TGTEL/25/A4111

# మంచితనం దినపత్రిక

జర్నలిస్ట్

MANCHITANAM JOURNALIST DAILY

manchithanamjournalist.online

గురువారం, జులై 30 2026, సంపుటి : 03 సంచిక : 14 - పేజీలు - 8 వెల : 5 రూ/..




### కాళేశ్వరం నుంచి నీటి చుక్క వాడకుండా

# అత్యధిక ధాన్యం పండించిన తెలంగాణ




**హైదరాబాద్, జులై 29** కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి చుక్క కూడా వాడకుండా భారతదేశంలోనే అత్యధికంగా ధాన్యం పండించిన రాష్ట్రం తెలంగాణ అని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన వారం రోజుల్లోనే లీక్ అయిందన్నారు. ఈ విషయం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి కూడా తెలుసునని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి సహా అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. సుమారు మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్ల వడ్డీ రూపంలో కడుతున్నామని వివరించారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పార్టీ పిచ్చి రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కానీ ఆ ప్రాజెక్ట్‌తో తాము అలాంటి రాజకీయాలు చేయడం లేదన్నారు.

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బాధ్యత లేకుండా మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. ఇసుకలో కాళేశ్వరం ఫౌండేషన్ వేశారని గుర్తు చేశారు. ఐఐటీ బాంబే ఆఫ్రి కంపెనీతో సాయిల్ టెస్ట్ చేయించామని పేర్కొన్నారు. బ్యారేజీలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని.. అంటే అది ఓపెన్ చేస్తే ప్రజలకు ఏమైనా అయితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కక్కుర్తి, అసమర్థత వలన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు. అయితే కాళేశ్వరం విషయంలో తమకు రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు.కాళేశ్వరం విషయంలో బిఆర్ఎస్ పార్టీ బూటకపు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కన్నెపల్లి పంపు హౌస్‌కు18 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. అన్నారం బ్యారేజ్‌కి రంధ్రాలు ఉన్నాయని జబ్రూ=ూ రిపోర్ట్ ఇచ్చిందని గుర్తు చేశారు. చీణూూ మొదట ప్రిలిమినరీ రిపోర్ట్ నవంబర్ 23 ఇచ్చిందని ప్రాజెక్ట్ నిర్మించారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు రూ. 1400 కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లు చెక్ రూపంలో ఇచ్చారని కల్వకుంట కవిత చెప్పారని..అది వాస్తవమని పేర్కొన్నారు.తనకు రిమేఘా సంస్థకు ఇవ్వలేదన్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సీబీఐకి లేఖ రాశామని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 24 గంటల్లో సీబీఐ విచారణ జరిపిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ధాన్యం కుంభకోణం చేసిన వారిని అరెస్ట్ చేస్తామన్నారు. ూాదీజ టన్నులు తమ హయంలో పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

### తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు

# సుప్రీంకోర్టులో భారీ ఊరట



**హైదరాబాద్, జులై 29:** తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారం గా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమ తులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది.అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తైన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

### కాంగ్రెస్‌ను రాజకీయంగా ఇరుకున పెట్టాలని


# బీఆర్ఎస్ వ్యూహం



**హైదరాబాద్ :** తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్లపై పోరు సాగిస్తున్న బీఆర్ఎస్ ఎస్సీ సంగ్రామ సదస్సుకు సన్నాహాలు చేస్తోంది. రైతు, యువ సంగ్రామ సదస్సులు పూర్తైన నేప థ్యంలో చేవెళ్ల వేదికగా ఎస్సీలకు, నాడు హస్తం పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకు సిద్ధమైంది. బీఆర్ఎస్‌లోని ఎస్సీ నేతలతో త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమై సదస్సు విషయంపై నిర్ణయం తీసుకోనున్నారు. డిక్లరేషన్లలో ఇచ్చిన హామీలపై : 2023 అసెంబ్లీ ఎన్ని కల సమయంలో కాంగ్రెస్ పార్టీ వివిధ వర్గాలకు ప్రకటించిన డిక్లరేషన్లనే బీఆర్?ఎస్? ఇప్పుడు రాజకీయ అస్త్రంగా మలుచుకుంటోం ది. ఎన్నికల ముందు రైతులు, యువత, మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు తదితర వర్గాలకు ప్రత్యేక డిక్లరేషన్ల రూపంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసే ందుకు ప్రధాన ప్రతిపక్షం కార్యాచరణను ముమ్మరం చేసింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా డిక్లరేషన్లలోని కీలక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది.ప్రజలకు వివరించాలనే : కాంగ్రెస్ పార్టీ ఏ వేదికలపై ఆయా డిక్లరేషన్లను ప్రకటించిందో, అదే ప్రాంతాల్లో "సంగ్రామ సదస్సులు" నిర్వహించాలని గులాబీ అధినాయకత్వం నిర్ణయించింది. దీంతో కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఇరుకున పాటు ఆయా వర్గాల్లో మళ్లీ తమ పట్టు పెంచుకోవాలని బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తోంది.

## తెలంగాణలో పోలీస్ కొలువుల జాతర

**- 7,437 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ**




**హైదరాబాద్ :**రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న లక్షలాది మంది నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ మేరకు పోలీస్‌శాఖలో సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, ఫైర్, జైళ్లశాఖలో పలు ఖాళీల భర్తీకి సంబంధించి 7,437 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. త్వరలో దరఖాస్తు తేదీలను ప్రకటిస్తామని పోలీసు నియామక మండలి తెలిపింది. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపింది. వివరాలకు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని నియామక మండలి తెలిపింది.

# సర్' ప్రక్రియను వేగవంతం చేయాలి

- 'సర్' ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుంది.
- ఢిల్లీలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం.



**ఢిల్లీ, జులై 29 :** ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.'సర్'పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏలను నియమించినట్లు చెప్పారు. 50 నుంచి 60 శాతం ఈ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో వందశాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి 'సర్' ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు (బుధవారం) జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీ చంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో 'సర్' ప్రక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

# తూర్పు కనుమల్లో అరుదైన మొక్క ఆవిష్కరణ.



**తిరుపతి జిల్లా:**మన తూర్పు కనుమలు దట్టమైన అడవుల తోనే కాదు, ప్రపంచంలో ఎక్కడా లేని అరు దైన సహజ సంపదతో నిండి ఉన్నా యని మరోసారి నిరూపితమైంది. తిరుపతి జిల్లా పరిధిలోని తూర్పు కనుమలలో పరిశోధకులు సరికొత్త రకానికి చెందిన అరుదైన మొక్కను కనుగొన్నారు.ఈ కొత్త వృక్ష జాతికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఒక ప్రత్యేకమైన పేరును ఖరారు చేశారు.యూఫోర్బి యేసీ కుటుంబానికి చెందిన ఈ కొత్త మొక్కకు "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్") అని పేరు పెట్టారు. తిరుపతి జిల్లాలోని ప్రసిద్ధ ఉబ్బలమడుగు జలపాతానికి సమీపంలో ఉన్న కంబకం కొండల ప్రాంతంలో మాత్రమే ఈ మొక్క సహజంగా పెరుగుతోంది. అందుకే ఆ ప్రాంత పర్యావరణ ప్రాముఖ్యతను గుర్తించి, దానికి గుర్తుగా 'ఉబ్బలమడుగెన్సిస్' అనే పేరును ఖరారు చేశారు.ఈ మొక్క ఆకులు తాకగానే మంత్రముగ్ధులను చేసే అద్భుతమైన సుగంధ పరిమళాలను వెదజల్లుతాయి. దీని ప్రత్యేకతలు, సువాసన విశేషాలు పవన్ కళ్యాణ్‌ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సహజ వారసత్వ సంపదను, ప్రకృతిని కాపాడుకోవడంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు అద్దం పడుతోంది.

### బంగాళాఖాతంలో మునిగిన వాళ్లే హైడ్రాను

# ముంచుతామంటారా



**హైదరాబాద్, జులై 29:** హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. (బుధవారం) మీడియాతో మాట్లాడు తూ. బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు. రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్‌ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు.

### ఆగస్టు 3లోగా 100 శాతం

# డిజిటలైజేషన్ పూర్తి చేయాలి




**హైదరాబాద్, జులై 29:** ఓటరు జాబితా సవరణ కేవలం తప్పులు లేని ఓటర్ల జాబితా కోసమేనని తెలంగాణ ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎస్ఐఆర్ (ూ×=) పురోగతిపై జిల్లా కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆగస్ట్ 3వ తేదీలోగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 76 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందన్నారు. 8 నియోజకవర్గాల్లో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు. జీహెచ్ఎంసీతోపాటు రంగారెడ్డి, మేడ్చల్ తదితర పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. డిజిటలైజేషన్‌లో నిర్లక్ష్యం వహిస్తే బీఎల్ఓలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకే కుటుంబ సభ్యుల ఓట్లన్నీ.. ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల సమావేశాలను వీడియో తీయాలని జిల్లా కలెక్టర్లను సీఈఓ ఆదేశించారు. వీఐపీ, వీవీఐపీ ఓటర్ల మ్యాపింగ్ చేపట్టాలని వారికి సీఈవో సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎస్ఐఆర్‌కు సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ఆయన పునరుద్ఘాటించారు.

గురువారం,
జూలై 30 2026
TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్
MANCHITANAM JOURNALIST DAILY
దినపత్రిక




# టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు





**మంచితనం జర్నలిస్ట్ మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులుగా నియమితులైన రామకృష్ణాపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, ఎన్టీఆర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ముప్పిడి లింగస్వామి గౌడ్లు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చిలుక ఉపేందర్ రెడ్డితో కలిసి టీపీసీసీ మెంబర్, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి నూతన అధ్యక్షులను శాలువాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని, కార్యకర్తలతో సమన్వయం పెంపొందిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. నూతన అధ్యక్షులు తమపై పార్టీ అధిష్ఠానం ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి, ప్రజాసేవకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, జ్ఞానేశ్వర్ యాదవ్, అక్బర్, రామకృష్ణ గౌడ్, హమ్మద్, షఫీ, నబీ, నాగేష్ నేత, పటేల్, సుదర్శన్, రమేష్ గౌడ్, కృష్ణ రావు, రేణుక, రమాదేవి, లావణ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా అల్కాపురి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి





**మంచితనం జర్నలిస్ట్ మహేశ్వరం:**
మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణపురం డివిజన్ పరిధిలోని అల్కాపురి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా టీపీసీసీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక హారతులు సమర్పించిన దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చిలుక ఉపేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, డివిజన్ అధ్యక్షులు ధనరాజ్ గౌడ్, ముప్పిడి లింగస్వామి గౌడ్, జ్ఞానేశ్వర్ యాదవ్, యాదవ రెడ్డి, రామకృష్ణ గౌడ్, రాజు, జంగారెడ్డి, కృష్ణ రావు, ఆలయ ప్రధాన అర్చకులు జయంత్, సంతోష్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పథంలో కుత్బుల్లాపూర్.. రూ.93 లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**మంచితనం జర్నలిస్ట్ కుత్బుల్లాపూర్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని రొడా మేస్త్రి నగర్లో రూ.31 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, అలాగే సుభాష్ చంద్రబోస్ నగర్--ఏలో రూ.62 లక్షల వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, ముఖ్యంగా వర్షాకాలంలో కాలనీల్లో నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ప్రస్తుతం చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులతో స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించబడటంతో పాటు కాలనీల మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని ఆయన తెలిపారు. ఈ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, జాకీర్ బలరాం, స్థానిక కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, మహిళా నాయకురాలు పద్మ, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, రషీద్ బేగ్, సలీం, దుర్గేష్, నరేందర్, నాగేందర్, నబి, కొండయ్య, ఆనంద్, రాజు, కిషన్, నీలి శ్రీను, ఆబేద్, ఉస్మాన్, రజాక్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గురువుల మహిమను చాటిన గురుపౌర్ణమి వేడుకలు.

**- గురుభక్తితో నిండిన శ్రీ సత్యనారాయణ గీతా మందిరం.**



**దౌల్తాబాద్, జూలై 29(**
గురుపౌర్ణమి సందర్భంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ సత్యనారాయణ గీతా మందిరంలో బుధవారం గురుపూజా మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, ప్రత్యేక పూజలు, గురుపూజ, వేద మంత్రోచ్చారణల నడుమ ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన భక్తులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని, అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానమార్గంలో నడిపించే మహనీయులు గురువులని పేర్కొన్నారు. గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి ధర్మమని, గురుపౌర్ణమి వంటి పర్వదినాల ఆచరణ ద్వారా ఆధ్యాత్మిక విలువలు, సంస్కారాలు మరింత బలోపేతమవుతాయని వివరించారు. అనంతరం భక్తులు గురువులకు పాదపూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం ముగింపులో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దుర్గాభవానిని దర్శించుకున్న పూసల సంఘం నాయకులు.

**- వనదుర్గా భవాని సన్నిధిలో ప్రత్యేక పూజలు.**



**దౌల్తాబాద్ జూలై 29**
కరీంనగర్ నియోజకవర్గ పూసల సంఘం నాయకులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొంది సమాజం సుఖశాంతులు, అభివృద్ధితో వర్ధిల్లాలని ప్రార్థించారు.
ఈ సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గ పూసల సంఘం గౌరవ అధ్యక్షుడు కోనేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఖమ్మం శ్రీనివాస్, కోశాధికారి కోనేటి శివ, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి శ్రీనివాస్తో పాటు సంఘం సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకుల నుంచి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

**- బంగారం వెండి నగదు అపహరణ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/జూన్29(**
గంభీరావుపేట మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది కుటుంబ సభ్య లు తెలిపిన ప్రకారం ఇంట్లో నుంచి సుమారు8తులాల బంగారం15 తులాల వెండి30 వేలు నగదు దుండగులు అపహరించరూ. రెండు రోజుల క్రితం ఇంటి యజమాని పత్తి స్వామి తన మామ ఆనారోగ్యంతో. కరీంనగర్ లోని ఓ ఆసుపత్రికి కుటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి వేల్లగా ఇదే అదునుగా భావించిన దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఇంటి పక్కన నివసించే బెజవాడ శ్రీదేవి. ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని గమనించి. యజమానికి సమాచారం అందించింది దీంతో పత్తి స్వామి ఇంటికి చేరుకొని పరిశీలించగా. ఇంటి తాళం పగలగొట్టి. ఇంట్లోని రెండు బీరువాల్లో భద్రపరిచిన బంగారం. వెండి. నగదు. గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసి పరారైనట్లు పోలీసులకు సమాచారం అందిగా. డి.ఎస్.పి నాగేంద్ర చారి. సిఐ వెంకటేష్. ఎస్సై శ్రీకాంత్. ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు

# వరద సహాయక చర్యలకై కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**రామగుండం,జులై 29 (**

వరద సహాయక చర్యల కొరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి,కమీషనర్. జె. అరుణ శ్రీ తెలిపారు. ఫోన్ నెం 9603666444, 1800 4257062 (టోల్ ఫ్రీ ) ,9392483959 లకు సమాచారం అందిస్తే తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ భారీ వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు నిరంతరాయంగా పని చేస్తుందని తెలిపారు.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక
గురువారం,
జూలై 30 2026



# వన్యప్రాణిని చంపిన 17 మంది వేటగాళ్లకు రిమాండ్




**అచ్చంపేటరూరల్ :** అటవీ వన్యప్రాణి సాంబార్ జింకను చంపి, తిన్న కేసుల్లో 17 మందికి న్యాయ స్థానం రిమాండ్ విధించింది. మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పద్మారం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పీర్ల దేవుని చెలక అటవీ ప్రాంతంలో పద్మారం, గోనబోయిన పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు వన్య ప్రాణి సాంబార్ జింకను చంపారు. అనంతరం జింక మాంసాన్ని వండుకుని తిన్నారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు విచారణ జరిపి అధారాలు సేకరించిందని జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర తెలిపారు. ఆధారాల ప్రకారం17 మంది నిందితులను గుర్తించి అరెస్టు చేసి, బుధవారం న్యాయస్థానంలో హాజరుపరచినట్లు వివరించారు. వారికి న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపుతూ కల్వకుర్తి సబ్‌జైలుకు తరలించాలని ఆదేశించిందని వెల్లడించారు. నిందితులను పట్టుకోవడంలో అచ్చంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారులు ఎఫ్‌డీవో చంద్ర శేఖర్, ఎం.ఏ. సుబూర్, ఈశ్వర్, మగ్దూం హుస్సేన్ పాల్గొన్నారు. డీఎఫ్‌వో రేవంత్ చంద్ర మాట్లాడుతూ వన్యప్రాణులు ప్రకృతి సమతుల్యతకు మూలస్తంభాలని, వాటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. వన్యప్రాణులను వేటాడడం, చంపడం, గాయపరచడం, ఉచ్చులు ఏర్పాటు చేయడం, విషప్రయోగం చేయడం, మాంసం లేదా ఇతర అవయవాలను స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలన్నీ వన్యప్రాణి (సంరక్షణ) చట్టం, 1972 ప్రకారం తీవ్రమైన శిక్షార్హమైన నేరాలని స్పష్టం చేశారు.

ప్రజల సహకారంతో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో అక్రమ వేటను పూర్తిగా అరికట్టి, వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తు ందని అయన తెలిపారు.

# 440కి 434 మార్కులొస్తే నువ్వేమైనా గొప్పోడివా లెక్చరర్ అవమానంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**కొత్తపల్లి:** ఇంటర్ ఫస్టియర్‌లో 440కి 434 మార్కులొచ్చాయి.. అయినా సరే మెచ్చుకోవాల్సిన లెక్చరర్.. తనకంటే ఒక మార్కు ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థితో పోలుస్తూ తీవ్రంగా అవమానించింది. అందరి ముందు చెంపదెబ్బ కొట్టింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన విద్యార్థ మూడు పేజీల సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. గద్వాల జిల్లాలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గద్వాల రూరల్ కొత్తపల్లికి చెందిన నేతి బొట్టు తరుణ్ (17) గద్వాల ప్రభుత్వ జూని యర్ కాలేజీలో బైపీసీ సెకండియర్ చదువు తున్నాడు. ఫస్టియర్ ఫలితాల్లో జిల్లాలోనే రెండో స్థానంలో నిలిచాడు. అయితే శనివా రం నాడు తరుణ్‌ను మహిళా లెక్చరర్ తీవ్రం గా అవమానించింది. 435 మార్కులు వచ్చిన మొదటి ర్యాంకర్‌తో పోలుస్తూ తిట్టింది. అలా




Govt. Junior college. Recently I got 434/440
marks with 98.63% and got second district
rank all over govt. junior colleges in Jogulamba
Gadwal Dist. And my another classmate got
435/440 marks with 98.86%
May a difference of just one mark
or 0.2% between two students is not a
big diffence. But a madam named 'Shir
who doesn't our subject teacher (or) our
dealing incharge, spoke as if the student
with the slightly higher marks had achieved
something extraordinary.
I suffered a lot because of that
one madam, just because I scored only
one mark less. She not only demotivated
me but also damaged my self respect in
front of everyone and every teacher who believe
me.
When I argued with her and told
"the way you're speaking is affecting my
reputation", she replied, "you're not the
son of a minister or any more important"

అవమానపరచడం కరెక్ట్ కాదని లెక్చరర్‌ను తరుణ్ విజ్ఞప్తి చేశాడు. దీనికి లెక్చరర్ మరింత రెచ్చిపోయింది. నువ్వేమైనా మంత్రి కొడుకువా, అంతకంటే గొప్పోడివా అంటూ తరుణ్ చెంపపై లెక్చరర్ కొట్టింది. అది చూసి క్లాస్‌లోని విద్యార్థులంతా నవ్వారు. దాన్ని అవమానంగా భావించి తరుణ్ తీవ్ర మనస్తాపానికి చెందాడు. ఈ విషయం తెలిసిన ప్రిన్సిపల్ వీరన్న సోమ వారం నాడు తరుణ్‌ను బాధపడవద్దని కౌన్సె లింగ్ ఇచ్చి పంపించాడు. ఇక మంగళవారం నాడు తరుణ్ కాలేజీకి రాలేదు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటిపైకప్పునకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తనకు జరిగిన అవమానంపై తరుణ్ సూసైడ్ నోట్ రాశాడు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఉండాలి కానీ అవ మానించకూడదు, ఒక్క సున్నిత మనస్కుడికి అవమానం జరిగితే ఎంత బాధపడతాడో ఆమెకు తెలియాలి అంటూ తరుణ్ ఆ సూసైడ్ నోట్‌లో రాశాడు.

ఆమెపై చర్యలు తీసుకోవాలని, ఇది ప్రజలందరికీ తెలియాలనే ఇలా చేస్తున్నానంటూ సూసైడ్ నోట్‌లోపేర్కొన్నాడు.

# రేవంత్ రెడ్డి స్కాంలు బయట పెట్టినందుకే

## పెద్ది సుదర్శన్ రెడ్డిపై కక్ష కట్టిన సీఎం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



ఈ రోజు అత్యంత విషాదకరమైన పరిస్థితిలో ఈ మీడియా సమావేశం పెట్టాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై వైద్యం పొందుతున్నారు. వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. వారి ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకుంటున్నామంచి పేరు ఉన్న వైద్యులతో ఎప్పటికప్పుడు కేసీఆర్ సంప్రదింపులు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సెక్యూరి టీ రివ్యూ అని పెట్టీ భద్రతను కుదింపు చేసింది. పెద్ది సుదర్శన్ రెడ్డికి కూడా సెక్యూరిటీ కుదింపు చేసింది. చిన్నతనంలోనే పెద్ది సుద ర్శన్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చాడు. వరంగల్ జిల్లాలో ప్రాణాలకు తెగించి రాజకీయాల్లోకి వచ్చాడు. చిన్న వయస్సులోనే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఆయుధ లైసెన్స్ ఉన్నది. దాదాపు 25 సంవత్సరాల నుండే ఆయనకు భద్రత దృష్టిలో పెట్టుకొని సెక్యూరిటీ కూడా ఇచ్చారు . 8 సంవత్సరాల కాలం పార్టీ కి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పదవిలో ఉన్నాడు. సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా జీతం తీసుకోకుండా పని చేశాడు. పెద్ది సుదర్శన్ రెడ్డికి ఎలాంటి చెడు అలవాట్లు లేవు.. చాలా ఒత్తిడికి లోనయ్యారు. ఆయనను ప్రభుత్వం ఒత్తిడికి గురిచేసింది. పెద్ది సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్ పని చేసినపుడు సివి ఆనంద్ కమిషనర్ గా చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన కొద్దిరోజులకే రూ.1100 కోట్ల కుంభకోణంను ఆయన బయటకు తీశా డు. అనేక దర్యాప్తు సంస్థలకు పిర్యాదు చేశా రు. ఒక్క రూపాయి లేకుండానే నేరుగా కాం గ్రెస్ నాయకులకు చేరాయి అని అనేక వాస్తవాలతో మీడియా ముందుకు తెచ్చాడు. గురుకుల పాఠశాలల్లో బంకర్ బెడ్లలో కూడా కుంభకోణాలు పెద్ది సుదర్శన్ రెడ్డి బయటకు తీశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి కుంభకోణాలు బయటకు రాగానే పెద్ది సుదర్శన్ రెడ్డికి గన్ లైసెన్స్ ఇవ్వకుండా చేశారన్నారు.

# ఓంకారాశ్రమంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**ఊట్కూర్ (కృష్ణ) :** నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గుడేబల్లూరు టైరోడ్డు సమీపంలోని కృష్ణానది తీరం ఉన్న శ్రీ ఓంకారాశ్రమం లో బుధవారం గురు పౌర్ణమిమహోత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు . వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఓంకారానందగిరి గురువును దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా గురు పూజ, పాదసేవ, ధ్యానం, భగవద్గీత పారాయణం, భజనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గురువు శిష్యురాలు శివ చైతన్యానంద రచించిన భక్తి గీతాల సీడీని ఆవిష్కరించారు. అదేవిధంగా శ్రీ ఓంకారాశ్రమం అధికారిక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఓంకారానంద స్వామి మాట్లాడుతూ గురువు చూపే మార్గమే మనిషిని అజ్ఞానాంధకారం నుంచి జ్ఞాన వెలుగులోకి నడిపిస్తుందని అన్నారు. గురువు బోధలను ఆచరణలో పెట్టినవారే నిజమైన శిష్యులని పేర్కొన్నారు. అనంతరం ఆశ్రమంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ఎల్కోటి నారాయణరెడ్డి, విఠోబా, శివన్న గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఉన్నాడనే ధైర్యంతో ఆంధ్రలో పంటలు సాగు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి :** ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికి రేవంత్ రెడ్డి ఉన్నాడనే ధీమాతో ఆంధ్రా ప్రజలు పంటలు వేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి (ఆరోపించారు. బుధవారం మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి జూరాల ప్రాజెక్టును సందర్శించి ఆత్మకూరులో మీడియా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడారు. జూరాల ప్రాజెక్టు నుంచి కుడి, ఎడమ ప్రధాన కాలువలకు నీటి విడుదల చేయకపోవడంపై మండి పడ్డారు. ఆంధ్రకు నీళ్లు వదులుతాడని తెలుసు కాబట్టే అక్కడి రైతులు ధైర్యంగా పంటలు వేస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఆంధ్రా ప్రజల మీద ఉన్న ప్రేమ తెలంగాణ ప్రజల మీద లేదని విమర్శించారు. ఆరోపించారు.

# హైడ్రాకు అందమైన భాష్యం చెబుతున్నారు హైదరాబాద్‌ను ధ్వంసం చేస్తున్నారు




**హైదరాబాద్:** హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తీసివేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విమర్శించారు. హైడ్రాకు అందమైన భాష్యం చెప్పి తమ ఇష్టాలకు అనుగుణంగా వాడుకుంటూ పెద్దల భూములు రక్షించుకుంటూ.. పేదల ఇండ్లు కూలగొడుతూ ఎంతో మందిని రోడ్డున పడేశారని అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాకు ఈ విషయాలు వెల్లడించారు. ప్రజలను మభ్యపెట్టడం కోసమే లక్షల కోట్ల రూపాయల ఆస్తులు కాపాడినట్లు రంగనాథ్ అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. దుర్గంచెరువు వద్ద ఉన్న నెక్టార్ గార్డెన్స్, ఫాతిమా కాలేజ్ లాంటి వాటి జోలికి హైడ్రా ఎందుకు వెళ్లడం లేదని మండిపడ్డారు. హిమాయత్ సాగర్, గండిపేట ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఇండ్ల వద్దకు హైడ్రా ఎందుకు వెళ్లడం లేదని, కోర్టును తప్పుదోవ పట్టించారని విమర్శించారు. రంగనాథ్ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద సుమోటోగా స్వీకరించాలని కోరారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోవడానికి హైడ్రా కూడా ఒక కారణం అని పేర్కొన్నారు. హైడ్రాను బ్లాక్ మెయిలింగ్‌కు సాధనంగా వాడుకోవటం సబబు కాదని, సీఎం, మంత్రులు అబద్ధాలు మాని పరిపాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు. కేసీఆర్, బీఆర్ఎస్‌లను తలచుకుంటే వారికి నిద్ర పట్టడం లేదని అన్నారు. పాలన చేయకుండా నిత్యం కేసీఆర్‌ను తిటుకుంటూ ఎన్నాళ్లు పబ్బం గడుపుతారని వెల్లడించారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎంపీడీవో అనిల్ రెడ్డి



**ఓదెల :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో కురుస్తున్న వర్షాలతోప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి , ఎస్సై సనత్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. కొలనూరు, ఓదెల రోడ్డు లో లెవెల్ కాజువేల వద్ద వరద ప్రవాహాలను పరిశీలించారు. ప్రజలు రోడ్డు లో లెవెల్ కాజువేల వద్ద వరద ప్రభావాన్ని దాటుకుంటూ వెళ్లవద్దని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు ప్రమాదం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాత ఇండ్లు ఉరుస్తున్నా, కూలిపోయే ప్రమాదం ఉన్న ఇండ్లలో నివసించ రాదన్నారు. చెరు వులు, కుంటలు ప్రమాద పరిస్థితికి చేరుకుంటే తెలియజేయాలన్నారు ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే అధికారులకు గాని, పోలీ సులకు గాని సమాచారం అందించాలని కోరారు.

# రాజ్యాంగమే సర్వోన్నతం ప్రభుత్వానికైనా అధికారులకైనా అంతిమ అధికారం రాజ్యాంగానిదే




భారతదేశంలో ఏ అధికారి అయినా, ఏ ప్రభుత్వం అయినా, ఏ సంస్థ అయినా రాజ్యాంగం కంటే గొప్పది కాదు. ప్రతి ఒక్కరూ ప్రధానంగా గుర్తుంచుకోవలసిన విషయమిది. ప్రభుత్వం జారీ చేసిన ఒక ఉత్తర్వు (జీవో) ద్వారా ఏర్పడిన సంస్థకు చట్టానికి అతీతమైన అధికారాలు లభించవు. జీవో అనేది శాసనసభ చేసిన చట్టానికి లోబడే ఉంటుంది. ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా న్యాయస్థానాల అధికారాలు, చట్టబద్ధమైన శాఖల అధికారాలను పక్కన పెట్టే పరిస్థితి ఏర్పడితే అది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మారుతుంది. రాజ్యాంగంలోని అధికరణం-141 ప్రకారం సుప్రీంకోర్టు ప్రకటించిన న్యాయ సూత్రాలు దేశంలోని అన్ని కోర్టులకు, ప్రభుత్వ అధికారులు కట్టుబడి ఉండాలి. అధికరణం-144 ప్రకారం దేశంలోని ప్రతి సివిల్ సర్వెంట్, న్యాయాధికారి సుప్రీంకోర్టుకు సహకరించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. ఇదే సూత్రం హైకోర్టుల తీర్పుల విషయంలో కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ అధికారి హైకోర్టు ఉత్తర్వులను గౌరవించి అమలు చేయాల్సిన రాజ్యాంగబద్ధ బాధ్యత కలిగి ఉంటారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ఒక ఆదేశం ఇచ్చిన తర్వాత దానిని అమలు చేయాలా వద్దా అనే నిర్ణయం ప్రభుత్వ అధికారికి ఉండదు. తప్పకుండా అమలు చేయడం విధి. వ్యక్తిగత అభిప్రాయాలు, రాజకీయ ఆదేశాలు, పరిపాలనా సౌలభ్యం ఏ కారణంతోనైనా కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడం ప్రజాస్వామ్య వ్యవస్థనే బలహీనపరుస్తుంది. కోర్టు ధిక్కరణ చట్టం-1971 ప్రకారం కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా అమలు చేయకుండా ఉండటం సివిల్ ధిక్కరణగా పరిగణనలోకి వస్తుంది. ఈ చట్టం ఉద్దేశం అధికారులను శిక్షించడం మాత్రమే కాదు, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడటం. ఎందుకంటే కోర్టు తీర్పులు అమలుకాకపోతే న్యాయం కేవలం కాగితాలకే పరిమితమవుతుంది. సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో ఈ అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నది. ప్రభుత్వ అధికారులు చట్టానికి అతీతులు కాదని, అధికారంలో ఉన్న వ్యక్తులు కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ఆ అధికారి బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం పదేపదే స్పష్టం చేసింది. ప్రభుత్వ యంత్రాంగం కోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేయడం రాజ్యాంగ పాలనను బలహీనపరుస్తుందని వ్యాఖ్యానించింది. సివిల్ సర్వెంట్ అంటే రాజకీయ నాయకుడి ప్రతినిధి కాదు, రాజ్యాంగ ప్రతినిధి. అందుకే ఆల్ ఇండియా సర్వీస్ (కండక్ట్) రూల్స్, 1968 ప్రకారం ప్రతి అధికారి నిజాయితీ, నిష్పాక్షికత, చట్టబద్ధతతో వ్యవహరించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. చట్టం సూత్రం వర్తిస్తుంది.

# మమ్మల్ని ఆదుకున్నది కేటీఆర్ సారే నేరెళ్లకు చెందిన గంధం గోపాల్ భార్య వెల్లడి



**రాజన్న సిరిసిల్ల:** జిల్లాతమను ఆదుకున్నది మాజీ మంత్రి కేటీఆర్ సారేనని రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరెళ్లకు చెందిన గంధం గోపాల్ భార్య లావణ్య తోపాటు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గంధం గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. తమ నివాసంలో విలేకరులతో వారు మాట్లాడు తూ.. గోపాల్ అనారోగ్యంతో దవాఖానలో ఉండగా కేటీఆర్ సార్ ఆదుకున్నట్టు చెప్పారు.

దవాఖాన ఖర్చు లతోపాటు అంత్యక్రియల ఖర్చులను ఆయనే చూసుకున్నారని, ఆర్థిక సాయం పంపించి ధైర్యంగా ఉండాలని చెప్పినట్టు వివరించారు.

మంచితనం దినపత్రిక
జర్నలిస్ట్
MANCHITANAM JOURNALIST DAILY
TGTEL/25/A4111

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న మంత్రి నారా లోకేష్

## రాజీనామా చేయాలి మాజీ మంత్రి పేర్నినాని



**అమరావతి :** ఏపీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని వైసీపీ మాజీ మంత్రి పేర్నినాని డిమాండ్ చేశారు. బుధవారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో మంత్రి చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రియింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. 2025 డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రీడాపోటీల్లో పాల్గొన్న అనుకూల వ్యక్తులకు ఉద్యోగ అవకాశం కల్పించారని ఆరోపించారు. ఈనెల 31న విద్యారంగ సమస్యలపై ఏపీలోని అన్ని జిల్లా కేంద్రాల్లో వైసీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు అన్ని నియోజకవర్గాల్లో రిలే దీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆగస్టు 10న ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు బకాయిలతో కలిసి చెల్లించాలని డిమాండ్ చేశారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం అన్న ప్రసాదం

## ట్రస్టుకు రూ10 లక్షలు విరాళం

**తిరుమల :** భక్తగ్రేసరుడు, నిత్యకల్యాణుడు వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు.

మంగళవారం 78,709 మంది భక్తులు దర్శించుకోగా 31,312 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.76 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. హైదరాబాద్‌కు చెందిన వెంకట గణేష్ గంగాధర్ దాసిక అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత టీటీడీ చైర్మన్ అందజేశారు.



## మాజీ మంత్రి కారుమూరికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

## ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత



**ఏపీ:** ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టి వేసింది. గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సమర్థించింది. ఈ కుంభకోణంతో తమకు ఎలాంటి సంబంధం లేదని, పిటిషనర్ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా బెయిల్ ఇవ్వాలని కారుమూరి తరఫు న్యాయ వాది అభ్యర్థించారు. అయితే ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం.. లిక్కర్ స్కామ్‌లో రూ.350 కోట్లకుపైగా అక్రమాలు జరిగినట్లు దర్యాప్తులో కనిపిస్తోందని చెప్పింది. ఈ కేసు లో ముందస్తు బెయిల్‌ను నిరాకరించింది. అంతే కాకుండా ఈ కేసులో కస్టోడియల్ విచారణ అవసరమని స్పష్టం చేసింది.

## మనం జీవించినా మరణించినా దేశం కోసమే

## రాజ్యసభలో ఎంపీ విజయ్ ఉద్వేగ ప్రసంగం



**న్యూఢిల్లీ:** రాజ్యసభలో దేశభక్తి, 'వందేమాతరం' విశిష్టతపై టీడీపీ ఎంపీ చింతకాయల విజయ్ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. రాజ్యసభ సమావేశాలలో భాగంగా 'నేషనల్ ఆనర్ అమెండ్‌మెంట్ బిల్లు'పై విజయ్ మాట్లాడుతూ.. ఈ క్షణం కేవలం ఓ వ్యక్తికి సంబంధించినది కాదని, ప్రజల నమ్మకానికి ప్రతీక అని అన్నారు. భారత ప్రజాస్వామ్య శక్తికి, జాతీయ ఆత్మను ప్రతిబింబించే 'వందేమాతరం' స్వరానికి ప్రతీకగా నిలిచే సందర్భమని అని పేర్కొన్నారు. భారతదేశం కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదని.. ఇది ఒక సజీవమైన సాంస్కృతిక వారసత్వమని అభివర్ణించారు. ఇది వందన, అభినందన, అర్పణ, తర్పణ భూమి అని ఉద్ఘాటించారు. దేశంలో పారే ప్రతి నది గంగతో.. ప్రతి రాయి శంకరునితో సమానమని పేర్కొన్నారు. 'మనం జీవించినా, మరణించినా ఈ దేశం కోసమే... చివరికి మన అస్థికలు గంగా జలంలో కొట్టుకుపోతున్నప్పుడు ఎవరు చెవిపెట్టి విన్నా 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అనే శబ్దాలే వినిపిస్తాయి' అని అన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' తెచ్చిన స్ఫూర్తిని, త్యాగాలను ఈ సందర్భంగా ఎంపీ విజయ్ గుర్తు చేసుకున్నారు. 1875లో బంకించంద్ర ఛటర్జీ రూపొందించిన 'వందేమాతరం' అనే రెండు పదాలు కోట్లాది మందిలో దేశభక్తిని రగిలించాయని అన్నారు. 1908లో కేవలం 18 సంవత్సరాల వయస్సులోనే ఖుదీరామ్ బోస్ ఉరికంభాన్ని ఎక్కుతూ 'వందేమాతరం' అని గర్జించారని గుర్తుచేశారు. అలాగే కాలాపానీ సెల్యులార్ జైలులో వీర్ సావర్కర్ క్రూరమైన చిత్రహింసలను తట్టుకుంటూ 'వందేమాతరం' అని బదులిచ్చారని తెలిపారు. ఆల్ఫ్రెడ్ పార్క్‌లో చంద్రశేఖర్ ఆజాద్ లొంగిపోకుండా ప్రాణాలర్పించే సమయంలోనూ ఇదే నినాదాన్ని పలికారన్నారని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నర్సీపట్నం ప్రాంతానికి చెందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగాన్ని ఈ సందర్భంగా చింతకాయల విజయ్ స్మరించుకున్నారు. బ్రిటిష్ సామ్రాజ్యం.. అల్లూరిని చెట్టుకు కట్టేసి పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చి చంపినప్పుడు కూడా ఆయన నోటి నుంచి వచ్చిన చివరి మాట 'వందేమాతరం' అని గుర్తుచేశారు. ఈ విప్లవ వీరుని త్యాగానికి గౌరవంగా ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి అల్లూరి సీతారామరాజుకు శిరస్సు వంచి ప్రణామాలు అర్పించారని కొనియాడారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి రాసిన 'బాధాయే ఆతీ హై ఆయే' అనే ప్రసిద్ధ కవితా పంక్తులను సభలో ప్రస్తావిస్తూ.. ఎంతటి ఆటంకాలు వచ్చినా, అగ్నిజ్వాలలు ఎదురైనా అడుగులో అడుగు వేసి ముందుకు సాగాలని ఎంపీ పిలుపునిచ్చారు. అందరం కలిసికట్టుగా ముందుకు సాగినప్పుడే దేశం పురోగమిస్తుందని స్పష్టం చేశారు. 'వందేమాతరం'లో మిగిలిన రెండు చరణాలకు సముచిత స్థానం కల్పించి, గౌరవాన్ని పెంచినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనకు ఈ అవకాశం లభించేలా ప్రోత్సహించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు ఎంపీ చింతకాయల విజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులను ముంచే స్టేట్‌మెంట్లు మానుకో

## జగన్‌కు అచ్చెన్నాయుడు హితవు



**అమరావతి:** రైతుల శ్రేయస్సు కోరుకోవడమే రాజకీయ నాయకుడి లక్షణమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు ఉపయోగపడే నిర్మాణాత్మక సలహాలు ఇస్తే ఆహ్వానిస్తామని.. రైతులను ప్రభుత్వం ఆదుకుంటున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో మరింత నష్టం చేయొద్దని వైసీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. 'నీ స్టేట్‌మెంట్ల వల్ల రైతులు మరింత ఒత్తిడిలోకి వెళ్లే అవకాశం ఉంది.. కనీసం అదైనా ఆలోచించు జగన్‌మోహన్ రెడ్డి' అంటూ హితవుపలికారు. పొగాకు రైతులను గతంలోనూ.. ఇప్పుడూ.. సక్రమంగా ఆదుకుంటున్న ప్రభుత్వం తమదే అని స్పష్టం చేశారు. 2014-15లో ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు కేజీకి రూ.20 ఇచ్చి రైతులను ఆదుకున్నామని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో 11 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. గత ఏడాది 25 మిలియన్ కేజీల హెచ్‌డీ బర్లీ పొగాకును రూ.270 కోట్లతో కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని తెలిపారు. కేంద్రంతో సంప్రదింపులు జరిపి, పొగాకు కంపెనీలపై ఒత్తిడి తెచ్చి రైతుల నుంచి కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రైతులకు కేజీకి రూ.20 సాయం అందించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.

కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు రూ.188 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిరోజూ పొగాకు రైతుల సమస్యలపై సమీక్షిస్తూ తగిన ఆదేశాలు ఇస్తున్నారని వెల్లడించారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న చర్యలు జగన్‌మోహన్ రెడ్డికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. 'జగన్‌మోహన్ రెడ్డి.. రైతులకు మంచి చేసే పని చేయి

.. రైతులను మరింత ముంచేలా చేసే నీస్టేట్‌మెంట్లుమానుకోవాలి అచ్చెన్నాయుడు హితవుపలికారు

## జగన్ క్రెడిట్ చోరీ చేస్తే జైలుకే

## ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సెటైర్



**న్యూఢిల్లీ:** భోగాపురం ఎయిర్‌పోర్ట్ క్రెడిట్.. చంద్రబాబు కొట్టేస్తున్నారంటూ వైసీపీ అధ్యక్షుడు, పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదమని టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ప్రతిపక్షనేతగా ఉన్నపుడు భోగాపురం వచ్చి.. ఎర్రబస్సు రాని భోగాపురానికి ఎయిర్‌పోర్ట్ ఎందుకన్నారని గుర్తుచేశారు. జగన్ క్రెడిట్ ఎవరూ చోరీ చేయరని.. ఆయన క్రెడిట్ చోరీ చేస్తే జైలుకే వెళతారంటూ సెటైర్ విసిరారు. జగన్ వ్యవహారం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎంపీ అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలను అవమానించే విధంగా వైసీపీ అధినేత మాట్లాడారని విమర్శించారు. ఎర్రబస్సు రాని ప్రాంతానికి ఎయిర్ బస్ ఎలా వస్తుందని అవహేళన చేశారన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ రాబోతున్నారని తెలిపారు. నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అద్భుతంగా ముందుకు వెళుతోందని చెప్పుకొచ్చారు. డీఎస్సీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. లోకేశ్ వేసిన సవాల్‌కు జగన్ పారిపోయారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దేశానికి, తెలుగు ప్రజలకు ఒక ఆదర్శమని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కొనియాడారు.

## టీడీపీ నేతలు పార్టీ లైన్ దాటి

## మాట్లాడవద్దు పల్లా శ్రీనివాసరావు



**అమరావతి:** టీడీపీ నేతలు కొంతమంది చేస్తున్న వ్యాఖ్యలతో కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. అందువల్ల నేతలు పార్టీ లైన్ దాటి మాట్లాడవద్దని ఆదేశించారు. ఎవరైనా గీత దాటితే మాత్రం చర్యలు చాలా కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. కూటమి ధర్మాన్ని అందరు తప్పని సరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని అందరు దృష్టిలో పెట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు.

**బోండా ఉమా వివరణతో టీడీపీ హైకమాండ్ సంతృప్తి..**

టీడీపీ నేత బోండా ఉమామహేశ్వరరావు ఇచ్చిన వివరణతో టీడీపీ హైకమాండ్ సంతృప్తి చెందిందని తెలిపారు. పార్టీ లైన్ దాటి మాట్లాడిన వారిపై చర్యలు మాత్రం తప్పవని హెచ్చరించారు. పార్టీ నియమావళికి అందరు కట్టుబడి ఉండాలని ఆదేశించారు. వైసీపీ నేతలతో టీడీపీ నేతలు ఎవరు వేదిక పంచుకోవద్దని హుకుం జారీ చేశారు. ఎక్కడైనా నివాళులు అర్పించాల్సి వేస్తే వెళ్లి రావాలని సూచించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఈ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నారని తెలిపారు. అందరు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని

## కలిసిన మంత్రి కొల్లు రవీంద్ర



**ఢిల్లీ:** కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ఢిల్లీలో కలిశారు. బందరు పోర్టు నుంచి మంగినపూడి బీచ్ మీదుగా రోడ్డు నిర్మాణానికి అనుమతించాలని కోరారు. ఈ సమావేశంలో చర్చించిన విషయాల గురించి మీడియాకు మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.150 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించాలని మంత్రి సూచించారు. ప్రతిపాదిత రోడ్డు ప్రభుత్వ భూముల గుండా వెళ్తున్నందున భూసేకరణ సమస్య లేదని తెలిపారు. ఈ రోడ్డు పూర్తి అయితే జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రధాన ద్వారంగా మారుతుందని చెప్పుకొచ్చారు. పోర్ట్ ద్వారా ఎగుమతి, దిగుమతి, కంటైనర్ ట్రాఫిక్ ఊపందుకుంటుందని వెల్లడించారు. మచిలీపట్నం ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్ పార్కులు, మీవీజు క్లస్టర్లకు సానుకూలంగా మారుతుందని మంత్రి వివరించారు. మంగినపూడి బీచ్‌కు రోడ్డు సదుపాయం పెరిగితే పర్యాటకాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మచిలీపట్నం నుంచి బంటుమిల్లి వరకు 20 కిలోమీటర్ల రోడ్డుకు ఆమోదం తెలపాలని విన్నవించారు. ఈ రోడ్డు పూర్తయితే పోర్టు, పారిశ్రామిక, పర్యాటక, లాజిస్టిక్స్ అభివృద్ధికి ప్రయోజనమని పేర్కొన్నారు.

## గుంతకల్లు మీదుగా తిరుపతి

## నాగర్‌సోల్ ప్రత్యేక రైలు

**గుంతకల్లు(అనంతపురం):** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గుంతకల్లు మీదుగా అప్ అండ్ డౌన్ సింగిల్ ట్రిప్ ప్రత్యేక రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. తిరుపతి-నాగర్‌సోల్ ప్రత్యేక రైలు (నం. 07427) ఆగస్టు 23వ తేదీన ఉదయం మూడున్నర గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8 గంటలకు నాగర్‌సోల్‌కు చేరుకుంటుందని పేర్కొన్నారు.

దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07428) ఆగస్టు 26న మధ్యాహ్నం రెండున్నర గంటలకు నాగర్‌సోల్‌లో బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 6-45 గంటలకు తిరుపతికి చేరుకుంటుందని తెలిపారు. ఈ రైలు రేణిగుంట, రాజంపేట, కడప, యర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్డు, రాయచూరు, క్రిష్ణా,



యాదగిరి, తాండూరు, వికారాబాద్, లింగంపల్లి, సికింద్రాబాద్, నిజామాబాద్, బాసర, ముద్‌ఖేడ్, నాందేడ్, పూర్ణా, పర్బని, జల్నా, ఛత్రపతి శంభాజీ నగర్ స్టేషన్ల మీదుగా వెళుతుందని వెల్లడించారు.

## బాబ్రీ మసీదు కూల్చివేతను వ్యతిరేకించడం

### దేశ వ్యతిరేకత కాదు బాంబే హైకోర్టు



**ముంబై:** అయోధ్య లోని బాబ్రీ మసీదు ను కూల్చివేసి ఉండకూడదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం "దేశ వ్యతిరేక చర్య" కిందకు రాదని బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ నేపథ్యంలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా కి చెందిన ఇద్దరు సభ్యులపై ముంబై పోలీసులు జారీ చేసిన నగర బహిష్కరణ ఉత్తర్వులను న్యాయస్థానం రద్దు చేసింది.కాగా ఎస్డీపీఐ కార్యకర్తలు ఫిరోజ్ అబ్దుల్ వహాబ్ ఖాన్, మహమ్మద్ రఫీక్ గులాం రసూల్ అన్సారీలను ఏడాది కాలం పాటు నగరం నుంచి బహిష్కరిస్తూ ముంబై పోలీసులు 2025 డిసెంబర్ 3న ఉత్తర్వులు జారీచేశారు. వక్ఫ్ సవరణ బిల్లు, చెంబూర్-గోవండి ప్రాంతంలోని సిమెంట్ గోడౌన్‌లవల్ల కలుగుతున్న వాయు కాలుష్యం, బాబ్రీ మసీదు కూల్చివేతకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలకు సంబంధించి 2024, 2025 సంవత్సరాల్లో నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా పోలీసులు ఈ చర్య చేపట్టారు.

ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ మాధవ్ జమ్దార్.. పోలీసుల చర్యలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "వారి అభిప్రాయం ప్రకారం, బాబ్రీ మసీదును కూల్చివేసి ఉండకూడదు. అది వారి వ్యక్తిగత అభిప్రాయం. అది దేశ వ్యతిరేక చర్య ఎలా అవుతుంది ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ భిన్నాభిప్రాయాలు కలిగి ఉండే హక్కు ఉంది" అని జస్టిస్ జమ్దార్ వ్యాఖ్యానించారు. పిటిషనర్లపై నమోదైన ఎఫ్ఐఆర్‌లలో ఒకటి ప్రతిపక్షాలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంబంధించినదని, అందులో కాంగ్రెస్, శివసేన కార్యకర్తలు కూడా పాల్గొన్నప్పటికీ వారి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కోర్టు గుర్తించింది. వారు చేసిన నినాదాలు సమాజంలో చీలికలు తెస్తాయన్న ప్రభుత్వ వాదనలకు ఎటువంటి ఆధారాలు చూపలేదని కోర్టు స్పష్టంచేసింది. కేవలం ఊహాజనిత భయాల ఆధారంగా పౌరుల ప్రాథమిక హక్కులను హరించలేమని, నగర బహిష్కరణ అనేది అసాధారణ చర్య అని, ఇటువంటి సందర్భాల్లో చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటించాలని న్యాయస్థానం తేల్చిచెప్పింది.

## రష్యా మోస్ట్ వాంటెడ్ జాబితాలో టెలిగ్రామ్ ఫౌండర్ పావెల్

### దురోవ్ తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నారంటూ ఆరోపణలు



**రష్యా:** టెలిగ్రామ్ ఫౌండర్ పావెల్ దురోవ్‌ను రష్యా మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేర్చింది. తీవ్రవాదాన్ని ప్రోత్సహించే చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై రష్యా అతడిని ఇంటర్నేషనల్ మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో చేర్చింది. రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ (ఎఫ్‌బీఎస్) ఈ ప్రకటన చేసింది. ఉగ్రవాదాన్ని, అతివాదాన్ని ప్రోత్సహించే కంటెంట్‌ను కట్టడి చేయడంలో టెలిగ్రామ్ విఫలమైందని రష్యా ఆరోపించింది. పలు టెలిగ్రామ్ ఛానెళ్లు, చాట్‌లను రష్యా వ్యతిరేక చర్యలకు ఉపయోగిస్తున్నప్పటికీ.. వాటిపై టెలిగ్రామ్ తగిన చర్యలు తీసుకోలేదని రష్యా విమర్శించింది.ఇదే సమయంలో కొన్ని టెలిగ్రామ్ ఛానెళ్లను ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తోందని కూడా రష్యా ఆరోపించింది. టెలిగ్రామ్‌ను వాడుకుని కొందరు రష్యన్లు ఉక్రెయిన్ రహస్యంగా నియమించుకుంటోం దని, దీనివల్ల అక్కడి ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని రష్యా అంటోంది. ఈ యాప్ ద్వారా రష్యా వ్యతిరేక ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే టెలిగ్రామ్ సంస్థపై ఆరోపణలు చేస్తూ, ఆ సంస్థ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్‌ను మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేర్చింది. ఇటీవల టెలిగ్రామ్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫాంల వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నియంత్రణకు రష్యా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందులోనూ ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇంటర్నెట్ వినియోగంపై ఆంక్షలు విధించింది. ప్రభుత్వ వ్యతిరేక కంటెంట్‌ను తీవ్రంగా పరిగణిస్తోంది. ఇప్పటికే ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వాటిని తన నియంత్రణలోకి తెచ్చుకుని పలు ఆంక్షలు విధించింది. అయితే, టెలిగ్రామ్‌ను మాత్రం కట్టడి చేయలేకపోయింది.అందుకే రష్యా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే మ్యాక్స్ అనే దేశీయ మెసేజింగ్ యాప్ వినియోగాన్ని కూడా రష్యా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. విదేశీ యాప్‌ల వాడకాన్ని తగ్గించాలని పౌరులకు సూచిస్తోంది.

ఇక టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్.. రష్యాలోనే జన్మించాడు. ఆ తర్వాత అతడు విదేశాలకు వెళ్లిపోయాడు. గత ఫిబ్రవరిలోనే రష్యా తనపై మోపిన అభియోగాలపై పావెల్ స్పందించారు. వ్యక్తిగత సమాచార గోప్యత, భావ ప్రకటనా స్వేచ్ఛను అణిచివేసేందుకు రష్యా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అందువల్లే తనపై తప్పుడు కేసులు పెడు తోందని పావెల్ విమర్శించారు.

## ఆగస్టు 12న సంపూర్ణ సూర్యగ్రహణం భారత్‌లో కనిపించదట ఎందుకంటే



2026 ఆగస్టు 12న సంపూర్ణ సూర్యగ్రహణం సంభవించనుంది. ప్రపంచవ్యాప్తంగా ఖగోళ శాస్త్రవేత్తలు, ఔత్సాహికులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ అరుదైన దృశ్యం భారతదేశంలో మాత్రం కనిపించదు. మన దేశంలో ఆ సమయానికి రాత్రి అవుతుండటమే ఇందుకు ప్రధాన కారణమట. సూర్యుడి కి, భూమి కి మధ్య చంద్రుడు అడ్డుగా వచ్చినప్పుడు సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడుతుంది. చంద్రబింబం సూర్యుడిని పూర్తిగా కప్పివేయడంతో పగటిపూట కూడా ఆకాశం చీకటిగా మారి, ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతాయి.

ఆ సమయంలో నక్షత్రాలు, గ్రహాలు కూడా స్పష్టంగా కనిపించే అవకాశం ఉంటుంది. నాసా శాస్త్రవేత్తల కథనం ప్రకారం.. సూర్యుడు చంద్రుడి కంటే 400 రెట్లు పెద్దదైనప్పటికీ, అదే స్థాయిలో దూరంగా ఉండటంవల్ల ఆకాశంలో చంద్రుడు, సూర్యుడు దాదాపు ఒకే పరిమాణంలో కనిపిస్తాయి. ఈ సంపూర్ణ గ్రహణం గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్, స్పెయిన్, పోర్చుగల్‌లోని కొన్ని ప్రాంతాలతోపాటు ఉత్తర రష్యా, అట్లాంటిక్ మహాసముద్రం పరిధిలో కనిపిస్తుంది. ఇక ఉత్తర అమెరికా, కెనడా, యూరప్, వాయువ్య ఆఫ్రికాలోని పలు ప్రాంతాల్లో పాక్షిక సూర్యగ్రహణాన్ని వీక్షించే అవకాశం ఉంది.భారత కాలమానం ప్రకారం.. ఆగస్టు 12 రాత్రి 9:45 గంటలకు ప్రారంభమయ్యే ఈ గ్రహణం ఆగస్టు 13 తెల్లవారుజామున 2:15 గంటల వరకు కొనసాగుతుంది. ఈ సమయంలో మన దేశంలో సూర్యరశ్మి ఉండదు కాబట్టి గ్రహణాన్ని వీక్షించే వీలు లేదు. అందువల్ల గ్రహణం సమయంలో పాటించే సూతక్ కాలం వంటి సాంప్రదాయ నియమాలు మనకు వర్తించవని పండితులు స్పష్టం చెబుతున్నారు. అయితే ఈ ఖగోళ అద్భుతాన్ని వీక్షించాలనుకునే భారతీయులు నాసా, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ వంటి సంస్థల అధికారిక వెబ్‌సైట్లు, యూట్యూబ్ ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూడవచ్చు.

# భోపాల్‌లో ఉద్రిక్తంగా రైతుల ఆందోళన సీఎం

## ఇంటి ఎదుట నిరసన ప్రధాన డిమాండ్లు ఇవే


**భోపాల్ :** మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో బుధవారం రైతులు భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని అడ్డుకునేందుకు చూసిన పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తింది. భోపాల్, ఒబ్దుల్లాగంజ్ ప్రాంతంలోని సీఎం మోహన్ యాదవ్ నివాసం వద్ద రైతులు ఆందోళన నిర్వహించారు. పప్పు ధాన్యాలకు సంబంధించిన పంటనలు 100 శాతం కొనుగోలు చేయాలని, కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. క్రాంతికారి కిసాన్ మజ్దూర్ సంఘటన్ యూత్ వింగ్ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన బాటపట్టారు.సీఎం ఇంటివరకు రైతులు మార్చ్ నిర్వహించారు. తమ డిమాండ్లు నెరవేరేవరకు ఆందోళన కొనసాగుతుందని ఈ సంఘం అధ్యక్షుడు అరుణ్ పటేల్ తెలిపారు. పప్పు ధాన్యాల్ని కనీస మద్దతు ధరతో వంద శాతం కొనుగోలు చేయాలనేది



తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు. అలాగే, ఈ టోకెన్ల విధానాన్ని రద్దు చేయాలని, ల్యాండ్ రికార్డుల ఆధారంగా ఫెర్టిలైజర్లను సబ్సిడీపై అందజేయాలని కోరారు. సీఎం ఇంటి ఎదుట ఆందోళన చేసేందుకు వందల మంది రైతులు అక్కడికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో భారీ ఎత్తున పోలీసులను, భద్రతా బలగాలను మోహరించారు. జైజవాన్.. జై కిసాన్ అంటూ రైతులు నినాదాలు చేశారు. ఐదు రోజులకు సరిపడా ఆహార పదార్థాల్ని తీసుకుని రైతులు ట్రాక్టర్ ట్రాలీలతో ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులను అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేయగా.. రైతులు వాటిని తొలగించి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులకు, రైతులకు మధ్య ఘర్షణ జరిగింది.అయితే, ఈ అంశంపై సీఎం మోహన్ యాదవ్ స్పందించారు. రైతుల డిమాండ్లు పరిష్కరించేందుకు, వారితో చర్చించేందుకు మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం చెప్పారు. రైతు సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని సీఎం చెప్పారు. మంత్రులు కన్నానా, క్రిష్ణ గౌర్, విశ్వాస్ సారంగ్, రాకేష్ సింగ్‌తోపాటు అధికారులు చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే రైతులతో మొదటి దశ చర్చలు పూర్తయ్యాయి. అయితే, సమస్య పరిష్కారంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## చీప్ హాలిడే ట్రిప్ పేరుతో మోసం థాయ్‌లాండ్‌లో

### ముగ్గురు భారతీయుల కిడ్నాప్ రూ.40 లక్షలు డిమాండ్




**థాయ్‌లాండ్:** తక్కువ బడ్జెట్‌లో థాయ్‌లాండ్ వెళ్లొద్దామని ఆశపడ్డ భారతీయులకు ఆ టూర్ ఒక పీడకలగా మిగిలింది. చీప్ ప్యాకేజ్ అంటూ ఆశచూపి రప్పించుకున్న ముగ్గురు భారతీయులను అక్కడి ఒక ముఠా కిడ్నాప్ చేసింది. ఈ కిడ్నాప్‌నకు పాల్పడింది కూడా భారతీయులే కావడం విశేషం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలివి. థాయ్‌లాండ్‌లో ఉంటున్న పాకిస్తాన్‌కు చెందిన ఒక వ్యక్తితో కలిసి ఐదుగురు భారతీయులు ఒక ముఠాగా ఏర్పడ్డారు. వారు తక్కువ ఖర్చుతో థాయ్‌లాండ్ టూర్ అంటూ విదేశాల నుంచి టూరిస్టుల్ని రప్పించుకుని, వారిని కిడ్నాప్ చేసి, డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.తాజాగా ఇలాగే, తక్కువ ఖర్చుతో వారం రోజులపాటు థాయ్‌లాండ్ టూర్ అంటూ ఆన్‌లైన్‌లో ప్రకటన ఇచ్చారు. ఇది చూసి ముగ్గురు భారతీయులు వారిని సంప్రదించారు. అలా, మోహిత్ (23), ఆశిష్ (24), హిమాన్షు (20) అనే ముగ్గురు భారతీయ యువకుల్ని తక్కువ ఖర్చుతో థాయ్‌లాండ్‌లోని పట్టాయాకు రప్పించుకున్నారు. అక్కడికి చేరుకున్న తర్వాత వారిని ఒక నిర్మానుష్యంగా ఉండే అపార్ట్‌మెంట్‌కు తీసుకెళ్లారు. అంటే.. వారిని కిడ్నాప్ చేశారు. వారి చేతులు, కాళ్లు కట్టేశారు. అరవకుండా నోటిని కూడా టేప్‌తో కట్టేశారు. తర్వాత వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేశారు. వీడియో కాల్ చేసి, ఆ కాల్‌లో ఈ యువకులపై దాడికి పాల్పడ్డారు. ముగ్గురి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, ఒక్కొక్కరూ రూ.40 లక్షలు ఇస్తేనే వారిని వదిలేస్తామని బెదిరించారు. ఈ ఫోన్ కాల్స్ ద్వారా పోలీసులకు దొరకకుండా విదేశాలకు చెందిన నెంబర్స్ ఉపయోగించారు నిందితులు.ఈ వీడియో కాల్స్ ద్వారా విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, అధికారులను సంప్రదించారు. ఈ విషయం బ్యాంకాక్‌లోని కొందరు బంధువుల ద్వారా భారత ఎంబసీకి చేరింది. వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఆ వీడియో కాల్స్ రికార్డింగ్స్, ఇతర ఆధారాలను అనుసరించి భారతీయుల్ని కిడ్నాప్ చేసిన బిల్డింగ్స్‌ను గుర్తించారు. పట్టాయా పోలీసులు ఆ ప్రదేశాన్ని గుర్తించి, రైడ్ చేశారు. అక్కడ ఒక ఫ్లోర్‌లో ముగ్గురు భారతీయ యువకుల్ని గుర్తించారు. అప్పటికే వారి కాళ్లు, చేతులు తాళ్లతో కట్టేసి ఉన్నాయి. ఇక నోటిని టేప్‌తో కట్టేశారు. వారి ఒంటిపై గాయాలు కూడా ఉన్నాయి. ఈ ముగ్గురిని పోలీసులు రక్షించారు. ఇదే సమయంలో పోలీసుల రాకతో నిందితులు అక్కడినుంచి పారిపోయారు. అయితే, వీడియో కాల్స్‌లో వారి ముఖాలు, ఇతర వివరాల ఆధారంగా నిందితులు ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. బ్యాంకాక్‌లోని ఖ్లాంగ్ టాన్ ఏరియాలోని ఒక హోటల్‌లో ఉన్న ఐదుగురు భారతీయుల్ని పోలీసులు అరెస్టు చేశారు.అప్పటికే వారు విమానం ద్వారా పారిపోయేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నిందితుల్ని అవతార్ సింగ్ (38), జగ్‌జిత్ సింగ్ (38), రాంబాలక్ కుమార్ (24), సుఖ్‌బిర్ సింగ్ (37), కుల్రా సింగ్ (27)గా గుర్తించారు. అంతకుముందు ముగ్గురు భారతీయుల్ని కిడ్నాప్ చేసిన బిల్డింగ్‌పై పోలీసులు దాడి చేయడానికి ముందు నిందితులు ఒక వ్యక్తిని రూ.30 లక్షలు తీసుకుని విడుదల చేసినట్లు కూడా పోలీసులు గుర్తించారు.

అతడి వివరాల్ని కూడా పోలీసులు సేకరిస్తున్నారు. భారతీయ ఎంబసీ, స్థానిక పోలీసుల జోక్యంతో భారతీయులు కిడ్నాప్ నుంచి బయటపడ్డారు.

## ఇండియన్ టూరిస్ట్లకు గుడ్ న్యూస్

### యూపీఐతో బుర్జ్‌ఖలీఫా టికెట్‌లు



భారతీయ పర్యాటకుల కు గుడ్‌న్యూస్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన భవనం బుర్జ్ ఖలీఫా ను సందర్శించేందుకు ఇప్పుడు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్‌ద్వారా ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చని యూఏఈ లో ఈ-కామర్స్ లావాదేవీల కోసం యూపీఐ చెల్లింపులను స్వీకరిస్తున్న తొలి సంస్థగా బుర్జ్ ఖలీఫా నిలిచింది. ఈ సేవలను ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ నియోపే , ఈమార్ ఎంటర్‌టైన్‌మెంట్ భాగస్వామ్యంతో ప్రారంభించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కొత్త సదుపాయంతో భారత పర్యాటకులు యూఏఈకి ప్రయాణానికి ముందే బుర్జ్ ఖలీఫా అధికారిక వెబ్‌సైట్ నుంచి తమకు నచ్చిన యూపీఐ యాప్‌తో సులభంగా టికెట్లు కొనుగోలు చేయవచ్చు. యూఏఈలో 2022 లోనే క్యూఆర్ కోడ్ ఆధారిత యూపీఐ చెల్లింపులు అందుబాటులోకి వచ్చాయి. నియోపే నెట్‌వర్క్‌లోని వ్యాపార సంస్థల వద్ద భారత పర్యాటకులు యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. ఇప్పుడు ఈ సేవలను ఆన్‌లైన్ బుకింగ్స్‌కు కూడా విస్తరించారు.

ఈ సందర్భంగా ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ ఎండీ, సీఈవో రితేశ్ శుక్లా మాట్లాడుతూ.. "విదేశాలకు వెళ్లినప్పుడు భారత పర్యాటకులు సులభమైన, సుపరిచితమైన చెల్లింపు అనుభవాన్ని కోరుకుంటున్నారు. ఈ సదుపాయంతో వారు యూఏఈకి రాకముందే తమకు అలవాటైన యూపీఐతో టికెట్లు బుక్ చేసుకోవచ్చు" అని తెలిపారు. గల్ఫ్ దేశాల్లో ఈ-కామర్స్ కోసం యూపీఐ సేవలను ప్రారంభించిన తొలి సంస్థ తమదేనని నియోపే సీఈవో విభోర్ ముంధాడా అన్నారు.

తమవద్దకు అత్యధికంగా వచ్చే అంతర్జాతీయ సందర్శకులలో భారతీయులు ఒకరని, ఈ కొత్త విధానం వారి బుకింగ్ ప్రక్రియను మరింత సులభతరం చేస్తుందని ఈమార్ ప్రతినిధి పేర్కొన్నారు.

## అమెరికా రష్యాపై ఆంక్షల బిల్లు

### భారత్ చైనాలపై సుంకాల చిల్లు



**అమెరికా:** రష్యా ఇరాన్‌లపై ఆంక్షల బిల్లును అమెరికా సెనెట్‌లో ప్రవేశ పెట్టారు. ఆ దేశాల నుంచి చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేస్తున్న భారత్, చైనా వంటి దేశాలపై 100 శాతం సుంకాలు విధించేందుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధమైంది. దివంగత నెటర్ లిండ్సే గ్రాహం ఈ బిల్లును రూపొందించారు. రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేసే ప్రధాన దేశాలపై ఆంక్షలు, ఇరాన్‌పై జరిమానాలు విధించడమే ఈ బిల్లు ఉద్దేశం. ఈ బిల్లుకు సెనెట్‌లో 86 ఓట్లు అనుకూలంగా, 12 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి.ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ సమయంలో బిల్లును ఆ దేశ మద్దతు కోరుతున్న అమెరికా సెనెట్‌లో ప్రవేశపెట్టడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా ఆక్రమణను లిండ్సే గ్రాహం వ్యతిరేకించారు. ఆయనకు నివాళిగా ఈ బిల్లును సెనెట్‌లో ప్రవేశ పెటారు. అందుకే ఈ బిల్లుకు లిండ్సే గ్రాహమ్ శీట 2026) పేరు పెట్టారు.ఇంధన ఎగుమతుల ద్వారా రష్యా ఆర్జిస్తున్న ఆదాయాన్ని కట్టడి చేసేందుకు, ఇరాన్‌పై చర్యలు తీసుకునేందుకు ట్రంప్‌నకు అవకాశం ఈ బిల్లు కల్పిస్తుంది.

ప్రతినిధుల సభకూడా ఆమోదిస్తే ఈ బిల్లు చట్టంగా మారుతుంది. అదే జరిగితే భారత్, చైనాతో సహా ప్రధాన దేశాలు వంద శాతం టారిఫ్‌ను ఎదుర్కోవాల్సిఉంటుంది. ఈ దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అధిక సుంకాలు విధిస్తారు.

మంచితనం
జర్నలిస్ట్ దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY
TGTEL/25/A4111

# పసుపు తెలుపు రంగులోనూ ఉంటుందని మీకు తెలుసా
## దాంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే



తెల్ల పసుపు (వైట్ టర్మరిక్) లేదా జెడోయరీ భారతీయులకు పెద్దగా పరిచయం లేని అరుదైన సుగంధ ద్రవ్యం. మన దేశంలో ఎక్కువగా పసుపు రంగు పసుపును పండిస్తారు. అందువల్ల తెల్ల పసుపు చాలా తక్కువగా కనిపిస్తుంది. ఇది అల్లంలా కనిపించినప్పటికీ, ప్రత్యేకమైన ఔషధ గుణాలు కలిగిన దుంప. శాస్త్రీయంగా దీనిని కుర్కుమా జెడోయారియా అని పిలుస్తారు. కొన్ని భారతీయ భాషల్లో దీనిని అంబా పసుపు అని కూడా అంటారు. మామిడి, పసుపు కలిసినట్లుగా ఉండే సువాసన దీని ప్రత్యేకత. తెల్ల పసుపు బయటకు గోధుమరంగు తొక్కతో, లోపల నారింజ లేదా లేత పసుపు రంగులో గట్టి దుంపలా ఉంటుంది. అల్లంలా కనిపించినప్పటికీ, ఇది పసుపు కుటుంబానికి చెందిన మొక్క. సాధారణంగా పొడి రూపంలో, ఎండబెట్టిన ముక్కలుగా లేదా తాజాగా మార్కెట్‌లో లభిస్తుంది. భారతీయ వంటల్లో తెల్ల పసుపును తాజాగా వాడటమే కాకుండా ఊరగాయల తయారీలో కూడా ఉపయోగిస్తారు. ఇండోనేషియా వంటి దేశాల్లో దీనిని ఎండబెట్టి కరివేపాకు పొడులు, ముఖ్యంగా సముద్ర ఆహార కూరల్లో మసాలాగా ఉపయోగిస్తారు.

**యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు..**

తెల్ల పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ (వాపులను తగ్గించే), యాంటీ మైక్రోబియల్ (సూక్ష్మక్రిములను నిరోధించే) గుణాలు ఉంటాయి. అందువల్ల జీర్ణకోశం, శ్వాసకోశానికి సంబంధించిన కొన్ని సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణక్రియ సరిగా లేకపోవడం, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో తెల్ల పసుపు ఉపయోగపడుతుంది. జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో ఇది సహాయకారిగా ఉంటుంది. తెల్ల పసుపులో ఉండే వాపు నిరోధక గుణాలు కీళ్ల వాపు, ఆర్థరైటిస్ వంటి సమస్యలతో బాధపడేవారికి కొంత ఉపశమనం కలిగిసాయి. అలాగే చిన్న గాయాలు, కొన్ని చర్మ సమస్యల నుంచి కోలుకోవడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే కుర్కుమెనోల్ అనే సమ్మేళనం నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**యాంటీ ఆక్సిడెంట్లు అధికం..**

ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే కుర్కుమిన్ వంటి సమ్మేళనాలు అలెర్జీ ప్రతిచర్యలను ప్రేరేపించే కొన్ని రసాయనాల విడుదలను తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. శ్వాసకోశ ఆరోగ్యానికి కూడా తెల్ల పసుపు ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. ఊపిరితిత్తుల్లో కఫం, శ్లేష్మం పేరుకుపోవడం వల్ల ముక్కు మూసుకుపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, జలుబు, ఆస్తమా వంటి సమస్యలు తలెత్తితే, తెల్ల పసుపులోని కొన్ని గుణాలు ఈ సమస్యలను తగ్గించడంలో తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే తెల్ల పసుపుపై జరిగిన పరిశోధనలు ఇంకా పరిమితంగానే ఉన్నాయి. కాబట్టి దీనిని ఆరోగ్య ప్రయోజనాల కోసం అధికంగా తీసుకునే ముందు వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. సమతుల్య ఆహారంలో భాగంగా ఊరగాయలు, టీ లేదా కూరల్లో పరిమిత మోతాదులో చేర్చుకోవడం ద్వారా దీని రుచి, పొందవచ్చు.

# క్యారెట్ పాస్తా ఇలా చేస్తే ఆ రుచే వేరు



**కావలసిన పదార్థాలు:** ఉడికించిన పాస్తా – ఒకటిన్నర కప్పు, క్యారట్ ముక్కలు – కప్పు, టమాటాలు – రెండు, ఉల్లి ముక్కలు – అర కప్పు, వెల్లుల్లి రెబ్బలు – నాలుగు, కూరగాయలు ఉడికించిన నీళ్లు– కప్పు, మిర్యాల పొడి – పావు స్పూను, నూనె, ఉప్పు, ఒరెగానో– తగినంత, తాజా క్రీము – కప్పు.

**తయారుచేసే విధానం:** ఓ బాణలిలో కాస్త ఆలివ్ ఆయిల్ వేసి ఉల్లి ముక్కలని వేయించాలి. అయిదు నిమిషాల తరవాత వెల్లుల్లి జత చేయాలి. ఘుమఘుమలాడుతుంటే క్యారెట్ ముక్కలు, టమాటాలు వేయాలి. ఉడికాక గరిటెతో మెత్తగా చేసి ఉప్పు, మిరియాల పొడి చేర్చి, స్టవ్ కట్టేయాలి. పూర్తిగా చల్లబడ్డాక మిక్సీలో వేసి, కూరగాయల నీళ్లని కలిపి మెత్తటి క్యారెట్ సాస్‌లా చేసుకోవాలి. ఓ పాన్‌లో ఈ సాస్‌ని కాస్త వేడి చేసి ఉడికిన పాస్తా వేయాలి. తాజా క్రీమును కూడా వేసి మొత్తం కలిపితే క్యారెట్ పాస్తా తయారు. పైన ఒరెగానోని చల్లడం మరచిపోకండి.

# ఆకలి తగ్గిందా ఏమీ తినాలనిపించడం లేదా
## అందుకు కారణాలు ఇవే ఏం చేయాలంటే



ఆకలి తగ్గిపోవడం అంటే చాలా మందిలో కనిపించే సాధారణ సమస్య. దీని వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందక బరువు తగ్గడం, బలహీనత, అలసట వంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు అనారోగ్యం, ఒత్తిడి లేదా జీవనశైలి కారణంగా ఆకలి తగ్గుతుంది. అయితే కొన్ని సులభమైన అలవాట్లను పాటించడం ద్వారా ఆకలిని సహజంగా పెంచుకోవచ్చు. ఒకవేళ ఆకలి రెండు వారాలకు పైగా తగ్గిపోవడం లేదా అనుకోకుండా బరువు తగ్గడం కొనసాగితే వైద్యులను తప్పనిసరిగా సంప్రదించాలి. ఆకలి అవకపోయినా భోజన సమయాలను ముందుగానే నిర్ణయించుకోవడం మంచిది. ప్రతి రోజూ ఒకే సమయానికి తినే అలవాటు చేసుకుంటే శరీరం క్రమంగా ఆ సమయానికి ఆకలిని కలిగిస్తుంది. ముఖ్యంగా పనుల్లో బిజీగా ఉండేవారికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఒకేసారి మూడు పెద్ద భోజనాలు చేయడం కష్టంగా అనిపిస్తే, రోజుకు ఐదు లేదా ఆరు చిన్న చిన్న భోజనాలుగా విభజించి తీసుకోవచ్చు. ఇలా తినడం వల్ల పొట్టపై భారం పడకుండా అవసరమైన పోషకాలు అందుతాయి. ఆకలి పెరిగిన తర్వాత మళ్లీ సాధారణ భోజన విధానానికి మారవచ్చు.

**వ్యాయామం చేయాలి..**

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కూడా ఆకలిని పెంచడంలో సహాయపడుతుంది. వ్యాయామం వల్ల శరీరం ఎక్కువ శక్తిని వినియోగిస్తుంది. దీంతో శరీరానికి మళ్లీ శక్తి అవసరమై సహజంగానే ఆకలి పెరుగుతుంది. అయితే ఈ ప్రభావం కనిపించడానికి కొన్ని రోజులు పడుతుంది. ఆకలి లేకపోయినా శరీరానికి తగిన కేలరీలు అందేలా చూడాలి. అలాంటి సమయంలో ప్రోటీన్, కేలరీలు అధికంగా ఉండే పానీయాలు లేదా స్మూతీలు తీసుకోవడం ద్వారా శక్తి అవసరాలను కొంతవరకు తీర్చుకోవచ్చు. ఒంటరిగా తినడం కంటే కుటుంబ సభ్యులు లేదా స్నేహితులతో కలిసి భోజనం చేయడం వల్ల ఎక్కువగా తినాలనే ఆసక్తి కలుగుతుంది. మంచి వాతావరణంలో భోజనం చేయడం కూడా ఆకలిని పెంచడంలో సహాయ పడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఆకలి తక్కువగా ఉన్నవారు తాత్కాలికంగా అధిక ఫైబర్ ఆహారాన్ని పరిమితంగా తీసుకుని, పోషకాలు అధికంగా ఉండే ఇతర ఆహారాలకు ప్రాధా న్యం ఇవ్వవచ్చు. అయితే ఫైబర్‌ను పూర్తిగా మానేయకూడదు, ఎందుకంటే అది జీర్ణ ఆరోగ్యానికి అవసరం.

**జంక్ ఫుడ్‌ను మానేయాలి..**

ఆకలి తక్కువగా ఉన్నవారు చిప్స్, ఐస్‌క్రీమ్ వంటి పోషకాలు తక్కువగా ఉండే ఆహారాల కంటే ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఆహారాలను ఎంచుకోవాలి. గుడ్లు, పాలు, పెరుగు, పప్పులు, చేపలు, చికెన్ వంటి ఆహారాలు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. అల్లం, జీలకర్ర, మిరియాలు, దాల్చిన చెక్క వంటి కొన్ని సుగంధ ద్రవ్యాలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని వంటల్లో ఉపయోగించడం వల్ల ఆహారం రుచిగా ఉండటంతోపాటు తినాలనే ఆసక్తి కూడా పెరుగుతుంది. భోజనానికి ముందు లేదా భోజనం చేసే సమయంలో ఎక్కువగా నీరు తాగితే కడుపు త్వరగా నిండిన భావన కలిగి తక్కువ ఆహారం తీసుకునే అవకాశం ఉంటుంది. అందువల్ల ఎక్కువ నీరు తాగాల్సి ఉంటే భోజనం చేసిన సుమారు అరగంట తర్వాత తాగడం మంచిది. అయితే రోజంతా తగినంత నీరు తాగడం మాత్రం తప్పనిసరి.

**రుచులను మార్చాలి..**

ప్రతిరోజూ ఒకే రకమైన ఆహారం తినకుండా అప్పుడప్పుడు కొత్త రుచులు, కొత్త వంటకాలు ప్రయత్నించడం వల్ల భోజనంపై ఆసక్తి పెరుగుతుంది. రుచులు, వాసనలు, వంట విధానాల్లో మార్పులు చేయడం ద్వారా ఆకలిని సహజంగా ప్రేరేపించవచ్చు. ఆకలి తగ్గడం కొన్నిసార్లు థైరాయిడ్ సమస్యలు, జీర్ణవ్యవస్థ వ్యాధులు, డిప్రెషన్, కొన్ని మందుల దుష్ప్రభావాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యల సంకేతంగా కూడా ఉంటుంది. కాబట్టి ఆకలి చాలా రోజుల పాటు తగ్గిపోవడం, బరువు వేగంగా తగ్గడం, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు ఉంటే స్వయంగా చికిత్స చేసుకోవడం కంటే వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# అసలు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అంటే ఏమిటి
## వీటి వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయి వేటిని తీసుకోవాలి



ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు శరీరానికి అత్యంత అవసరమైన ఆరోగ్యకరమైన కొవ్వులలో ఒకటి. ఇవి మెదడు పనితీరు, గుండె ఆరోగ్యం, శరీర కణాల పనితీరుకు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే శరీరం ఈ ముఖ్యమైన కొవ్వులను స్వయంగా తయారు చేసుకోలేదు. అందుకే ఆహారం ద్వారా తప్పనిసరిగా తీసుకోవాలి. సమతుల్య ఆహారంలో ఒమెగా 3 సమృద్ధిగా ఉండే పదార్థాలను చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఒమెగా3 ఫ్యాటీ యాసిడ్లు శరీరంలో వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి మెదడు ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగపడతాయి. అందుకే రోజువారీ ఆహారంలో ఒమెగా 3 అధికంగా ఉండే ఆహారాలను చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

**చేపలు, చియా విత్తనాలు..**

సాల్మన్ చేప ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లకు అత్యుత్తమ వనరులలో ఒకటి. ఇందులో ఒమెగా 3తోపాటు ప్రోటీన్, పొటాషియం, సెలీనియం వంటి ముఖ్యమైన పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయి. క్రమం తప్పకుండా చేపలు తినేవారికి ఇది మంచి ఎంపికగా నిలుస్తుంది. చియా గింజలు కూడా ఒమెగా 3కి అద్భుతమైన వనరు. వీటిని స్మూతీలు, మిల్క్‌షేక్‌లు, పెరుగు లేదా ఓట్స్‌లో కలిపి తీసుకోవచ్చు. అలాగే ధాన్యాలకు ప్రత్యామ్నాయంగా కూడా వీటిని ఉపయోగించవచ్చు. చిన్న పరిమాణంలోనే ఎక్కువ పోషకాలు అందించే గింజలలో చియా గింజలు ముఖ్యమైనవి. వాల్‌నట్స్‌లో ఒమెగా 3తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిని ఆరోగ్యకరమైన స్నాక్‌గా తీసుకోవచ్చు. రోజూ కొద్దిపాటి వాల్‌నట్స్ తినడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు కలగడమే కాకుండా శరీరానికి అవసరమైన మంచి కొవ్వులు కూడా అందుతాయి.

**అవిసె గింజలు, సోయాబీన్స్..**

అవిసె గింజలు (ఫ్లాక్స్‌సీడ్స్) సూపర్‌ఫుడ్‌గా గుర్తింపు పొందాయి. వీటిలో ఒమెగా 3తో పాటు ఫైబర్, ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. ఇవి ఆకలిని నియంత్రించడంలో, తీపి పదార్థాలపై కోరికను తగ్గించడంలో, బరువు నియంత్రణకు సహాయపడటంలో ఉపయోగపడతాయి. వీటిని పొడి చేసి చపాతీ పిండి, పెరుగు లేదా స్మూతీల్లో కలిపి తీసుకోవచ్చు. సోయాబీన్స్ కూడా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లకు మంచి వనరు. ముఖ్యంగా ఇందులో ఉండే ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి తోడ్పడుతుంది. సోయాబీన్స్‌ను వివిధ వంటకాల రూపంలో ఆహారంలో చేర్చుకోవచ్చు. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల లోపం వల్ల చర్మం పొడిబారడం, మూడ్ మార్పులు, జ్ఞాపకశక్తి తగ్గడం, అలసట వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలికంగా లోపం కొనసాగితే గుండె ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది. అందువల్ల చియా గింజలు, వాల్‌నట్స్, అవిసె గింజలు, సోయా బీన్స్, సాల్మన్ వంటి ఒమెగా 3 అధికంగా ఉండే ఆహారాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా శరీరానికి అవస రమైన ఈ ముఖ్య మైన పోషకాన్ని పొందడంతోపాటు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని ఆరోగ్య నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఉదయం అల్పాహారంలో పాలు లేదా నారింజ రసం
## ఏది ఉత్తమ ప్రయోజనాలను ఇస్తుంది



పొద్దున్నే అల్పాహారం రోజంతా శరీరానికి శక్తిని అందించే అత్యంత ముఖ్యమైన భోజనం. రాత్రంతా ఉపవాసం చేసిన తర్వాత శరీరానికి పోషకాలు, శక్తిని అందించే ఆహారం అవసరం. అల్పాహారంలో పాలు తాగాలా లేక నారింజ రసం తాగాలా అనే సందేహం చాలా మందికి ఉంటుంది. ఈ రెండింటికీ ప్రత్యేకమైన పోషక విలువలు ఉన్నప్పటికీ, ఆరోగ్యపరంగా కొన్ని లాభాలు, నష్టాలు కూడా ఉన్నాయి. పాలను అల్పాహారంలో తీసుకోవడం వల్ల శరీరానికి మంచి నాణ్యమైన ప్రోటీన్ అందుతుంది. ఒక గ్లాస్ పాలలో రోజువారీ అవసరమైన ప్రోటీన్‌లో సుమారు 20 శాతం వరకు లభిస్తుంది. ఈ ప్రోటీన్ ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించి మధ్య మధ్యలో చిరుతిళ్లు తినాలనే కోరికను తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో మధ్యాహ్న భోజన సమయంలో అతిగా తినే అవకాశం కూడా తగ్గుతుంది. అంతే కాకుండా పాలలో ఉండే కాల్షియం శరీర బరువును నియంత్రిం చడం లో సహాయపడే కొన్ని హార్మోన్ల పనితీరుకు తోడ్పడుతుంది.

**పాలను తాగితే ఏం జరుగుతుంది..**

అయితే పాలకు కొన్ని ప్రతికూల అంశాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా పూర్తి కొవ్వు (ఫుల్ ఫ్యాట్) ఉన్న పాలలో శాచురేటెడ్ ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. దీన్ని అధికంగా తీసుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా మధుమేహం లేదా ఊబకాయం ఉన్నవారు పాల రకాన్ని ఎంపిక చేసుకునేటప్పుడు జాగ్రత్త వహించాలి. నారింజ రసం కూడా అల్పాహారంలో చాలామంది ఇష్టంగా తీసుకునే పానీయం. ఒక గ్లాస్ నారింజ రసం ద్వారా శరీరానికి రోజుకు అవసరమైన విటమిన్ సి దాదాపు పూర్తిగా అందుతుంది. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి చర్మాన్ని సూర్యకిరణాల వల్ల కలిగే నష్టాల నుంచిరక్షించడంలోసహాయపడుతుంది.

# గోధుమ గడ్డి జ్యూస్ నిజంగానే క్యాన్సర్ తగ్గిస్తుందా
## ఇందులో వాస్తవమెంతో తేల్చి చెప్పిన డాక్టర్



ఈరోజుల్లో చాలా మంది ఆరోగ్యం పట్ల బాగా శ్రద్ధ చూపిస్తున్నారు. ఆ క్రమంలో బాగా పాపులర్ అయిన హెల్తీ డ్రింగ్ గోధుమ గడ్డి జ్యూస్. ఆకుపచ్చగా ఉండే ఈ జ్యూస్ తాగితే ఒంటికి కొండంత బలం వస్తుందని చాలా మంది నమ్ముతారు. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం నుంచి బాడీకి ఎనర్జీ ఇవ్వడం వరకు మంచి సపోర్ట్‌గా నిలుస్తుంది. అయితే సోషల్ మీడియాలో దీనిని క్యాన్సర్‌ని నయం చేసే సంజీవనిలా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అసలు గోధుమ గడ్డి జ్యూస్ క్యాన్సర్‌ను నయం చేస్తుందా, దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఎడ్విన రాజ్ హెచ్‌ఓడీ – క్లినికల్ న్యూట్రిషన్ & డైటెటిక్స్ పేర్కొన్నారు. ఆ విషయాలను ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం..

నిపుణులు ఏం చెప్పారంటే.. ఎడ్విన్ రాజ్ హెచ్‌ఓడీ – క్లినికల్ న్యూట్రిషన్ & డైటెటిక్స్ ప్రకారం.. గోధుమ గడ్డి జ్యూస్ తాగడం వల్ల క్యాన్సర్ నయమవుతుందని చెప్పడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. కాబట్టి సర్జరీ, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యునోథెరపీ లేదా టార్గెటెడ్ థెరపీ వంటి వైద్య చికిత్సలకు గోధుమ గడ్డి జ్యూస్ ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదు. గోధుమ గడ్డిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు, క్లోరోఫిల్, కొన్ని రకాల మొక్కల కాంపౌండ్లు ఉంటాయి. ఇవి సాధారణ ఆరోగ్యానికి తోడ్పడటంతో పాటు ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించడంలో సమతుల్య ఆహారంలో భాగం కావడానికి సహాయపడతాయి. అయితే మానవులపై జరిపిన పరిశోధనలు చాలా పరిమితంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్‌ను నివారించగలవని, చికిత్స చేయగలవని లేదా పూర్తిగా నయం చేయగలవని ఎక్కడా నిరూపించబడలేదు. కొన్ని చిన్న చిన్న పరిశోధనల ప్రకారం గోధుమ గడ్డి జ్యూస్ వినియోగం సాధారణ ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి లేదా మాత్రమే.

# రక్తంలో ప్లేట్‌లెట్స్ కౌంట్ పెరగడానికి ఇంటి చిట్కాలు

డెంగ్యూ సమయంలో బొప్పాయి ఆకుల రసం గురించి తరచూ ప్రచారం జరుగుతుంది. బొప్పాయి ఆకు రసంలో బ్లడ్ ప్లేట్‌లెట్స్ సంఖ్యను పెంచే సామర్థ్యం ఉందని కొన్ని అధ్యయనాలు (ఉదాహరణకు జజీమీా అధ్యయనం) కూడా పేర్కొన్నాయి. తాజా బొప్పాయి ఆకులను నలిపి రసం తీయవచ్చు. లేదా మార్కెట్లోనూ ఇది లభిస్తుంది. ఈ రసాన్ని రోజుకు రెండుసార్లు 30 మిల్లీలీటర్లు తాగడం మంచిది. దానిమ్మ పండులో ఐరన్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. దీనిలోని పోషకాలు ప్లేట్‌లెట్లను తగ్గించే ఇన్ఫ్లమేషన్‌తో పోరాడటానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. దానిమ్మ పండును తరచూ తీసుకుంటే ప్లేట్‌లెట్ స్థాయిల పునరుద్ధరణకు సహాయపడుతుందని, రక్తం స్థాయిలు మెరుగుపడినట్లు కొన్ని అధ్యయనాలు సైతం నిరూపించాయి. గుమ్మడికాయ, గుమ్మడికాయ లో విటమిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముక మజ్జలో ప్లేట్‌లెట్ల ఉత్పత్తికి తోడ్పడు తుంది. గుమ్మడికాయ గింజలలో జింక్, ఒమేగా-3లు, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ప్లేట్‌లెట్ల సంశ్లేషణను మెరుగు పరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మీ డైట్‌లో గుమ్మడికాయ, గుమ్మడి గింజలను తీసుకుంటే రక్తకణాలు పెరుగుతాయి. ఆకు కూరలు పాలకూర, బచ్చలికూర, మెంతి ఆకుల వంటి ముదురు ఆకుపచ్చ కూరగాయలలో విటమిన్ ఖ అధికంగా ఉంటుంది. ఇది రక్తం గడ్డకట్టడానికి చాలా అవసరం. బీట్‌రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఐరన్ పుష్కలంగా ఉంటటాయి. ఇది రక్తాన్ని క్లీన్ చేస్తుంది. సహాయపడుతుంది.





# 10 000 మీటర్ల పరుగులో
# గుల్వీర్ సింగ్‌కు సిల్వర్ మెడల్




**గ్లాస్‌గో:** భారత అథ్లెట్ గుల్వీర్ సింగ్ చరిత్ర సృష్టించాడు. కామన్‌వెల్త్ క్రీడల్లో మెన్స్ 10వేల మీటర్ల ఈవెంట్‌లో పతకం సాధించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. ఆ ఈవెంట్‌లో గుల్వీర్ .. రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. జాతీయ రికార్డు హోల్డర్ అయిన గుల్వీర్.. కామెన్‌వెల్త్ గేమ్స్‌లో ఇండియాకు అథ్లెటిక్స్‌లో రెండో సిల్వర్ మెడల్ అందించాడు. ఇదే మెగా ఈవెంట్‌లో మెన్స్ హై జంప్ కేటగిరీలో సర్వేశ్ కుషేర్ కూడా సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. గుల్వీర్ సింగ్ 27:49.78 సెకన్లలో పదివేల మీటర్ల పరుగును ఫినిష్ చేశాడు. మొదటి స్థానంలో ఆస్ట్రేలియా అథ్లెట్ కై రాబిన్‌సన్ ఉన్నాడు. 27:48.93 సెకండ్స్ టైంతో రాబిన్‌సన్ స్వర్ణ పతకాన్ని ఎగురేసుకుపోయాడు. గ్లాస్‌గోలోని స్కాట్‌స్టోన్ స్టేడియంలో భారీ వర్షం మధ్య పదివేల మీటర్ల ఈవెంట్‌ను నిర్వహించారు. ప్రతికూల వాతావరణంలోనూ భారత అథ్లెట్ గుల్వీర్ అద్భుత ప్రదర్శన ఇచ్చాడు. ఆరంభం నుంచి లీడింగ్‌లో ఉన్న 28 ఏళ్ల గుల్వీర్.. ఫినిషింగ్ ల్యాప్స్ సమయంలో అద్భుతంగా దూసుకెళ్లాడు. మెడల్ గెలవడం ఎప్పుడూ సంతోషాన్ని ఇస్తుందని, రేస్ బాగా జరిగిందని, వర్షం ఉన్నా.. మెడల్ గెలవడం వల్ల అవన్నీ మరిచిపోతామని, ఎండ, వాన, వేడి ఇవేమీ గుర్తుకు రావని ఆసియా చాంపియన్ గుల్వీర్ అన్నారు. అన్నీ భగవంతుడిపైనే వదిలేశానని అన్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని ఆత్రౌలీకి చెందిన అతను ప్రస్తుతం ఆర్మీలో చేస్తున్నాడు. తన ఈవెంట్ గురించి ఫ్యామిలీకి ఇంకా చెప్పలేదన్నాడు. ఇప్పుడు తాను 5కే రన్‌పై ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. అమెరికాలోని స్కాట్ సిమ్మన్స్ సమక్షంలో గుల్వీర్ శిక్షణ పొందుతున్నాడు. అయితే ఆఫ్రికన్ రన్నర్స్ ఉన్న ఈ ఈవెంట్‌లో చాలా చాకచక్యంగా గుల్వీర్ తన రేస్‌ను కొనసాగించాడు. 10,000 మీటర్ల పరుగులో 1986 కామన్‌వెల్త్ క్రీడల తర్వాత తొలిసారి పోడియంపై ఆఫ్రికా అథ్లెట్ కనిపించలేదు.

మహిళల హై జంప్‌లో భారత్‌కు నిరాశ ఎదురైంది.

ఆసియా చాంపియన్ పూజా సింగ్.. టోర్నీ నుంచి నిష్క్రమించింది. 1.82 మీటర్ల ఎత్తును ఆమె క్లియర్ చేయలేకపోయింది. వర్షం వల్ల 19 ఏళ్ల పూజ సరైన రీతిలో పర్ఫార్మ్ చేయలేదు.

### భళా షర్మిల అదరహో అజయ్ పారా షాట్‌పుట్‌లో
## పసిడితో ధన్‌ఖడ్ కొత్త చరిత్ర




**గ్లాస్గో :** పోలియో రాకసి రూపంలో వచ్చిన వైకల్యాన్ని.. పెండ్లి రూపంలో ఎదురైన కష్టాలను అధిగమించి క్రీడలకు రిటైర్మెంట్ ఇచ్చే 34 ఏండ్ల లేటు వయసులో కెరీర్ ఆరంభించిన ధీర వనిత షర్మిల ధన్‌ఖడ్ కామన్వెల్త్ గేమ్స్‌లో కొత్త చరిత్ర సృష్టించింది. మెగా గేమ్స్ చరిత్రలో పారా అథ్లెటిక్స్‌లో భారత్‌కు తొలి బంగారు పతకం అందించిన క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. మహిళల పారా షాట్‌పుట్‌లో షర్మిల స్వర్ణం గెలవగా.. ఇదే పోటీలో శిల్పా శైలా కాంస్యంతో మురిసింది. ఇంకోవైపు తండ్రి బాటలో పయనించిన తెలుగు వెయిట్ లిఫ్టర్ వల్లూరి అజయ్ బాబు, హై జంపర్ సర్వేశ్ కుశారే రజతాలతో మెరడంతో కామన్వెల్త్‌తో భారత పతకాల సంఖ్య పదికి చేరింది. సోమవారం అర్ధరాత్రి జరిగిన ఎఫ్57 కేటగిరీ మహిళల షాట్‌పుట్‌లో షర్మిల గుండును 9.81 మీటర్ల దూరం విసిరి గోల్డ్ సొంతం చేసుకుంది. 20 ఏండ్ల కామన్వెల్త్ పారా అథ్లెటిక్స్ చరిత్రలో భారత్‌కు ఇదే తొలి పసిడి కావడం విశేషం. శిల్ప 7.26 మీటర్లత్రో చేసి కాంస్యం అందుకుంది. తొలుత నైజీరియాకు చెందిన యుకారియా ఇయాజీ మూడో స్థానంలో నిలిచినట్టు అధికారులు ప్రకటించారు. అయితే, భారత్ నిరసనతో నిర్వహించిన రివ్యూలో నైజీరియా అథ్లెట్ ఫౌల్ చేసినట్టు తేలడంతో శిల్పకే కాంస్యం దక్కింది. ఇక, పురుషుల హైజంప్‌లో కొద్దిలో స్వర్ణం చేజార్చుకున్న సర్వేశ్ కుశారే రజతం అందుకున్నాడు. హోరాహోరీగా సాగిన పోటీలో సర్వేశ్, జమైకా జంపర్ రొమైన్ బెక్‌ఫోర్డ్ ఇద్దరూ 2.25 మీటర్లు ఎత్తు దూకారు. కానీ, 2.28 మార్కును అధిగ మించలేకపోయారు. విజేతను తేల్చేందుకు అంతకుముందు చేసిన ప్రయత్నాల్లో ఇద్దరు అథ్లెట్ల వైఫల్యాలను (కౌంట్ బ్యాక్) లెక్కిం చారు. ఒకేసారి విఫలమైన బెక్‌ఫోర్డ్ స్వర్ణం అందుకోగా.. రెండు ప్రయత్నాల్లో ఫెయిలైన సర్వేశ్ రజతంతో సంతృప్తి చెందాడు.

అయి నా కామన్వెల్త్ గేమ్స్ హైజంప్‌లో సిల్వర్ నెగ్గిన భారత అథ్లె ట్‌గా రికార్డు సృష్టించాడు.

### కామన్వెల్త్ గేమ్స్ సెమీస్‌కు బాక్సర్లు సాక్షి, అరుంధతి
## భారత్‌కు మరో రెండు పతకాలు ఖాయం




కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్లు మరోసారి సత్తా చాటారు. మహిళల 51 కేజీల విభాగంలో సాక్షి చౌదరి, 66 కేజీల విభాగంలో అరుంధతి చౌదరి సెమీఫైనల్‌కు అర్హత సాధించారు. భారత్‌కు మరో రెండు పతకాలు ఖాయం చేశారు. ఇప్పటికే లవ్లీనా బోర్గొహైన్ (75 కేజీలు), ప్రియా ఘంఘాస్ (60 కేజీలు), ప్రీతి పవార్ (54 కేజీలు), జాదుమణి సింగ్ (55 కేజీలు) కూడా సెమీస్‌కు చేరడంతో భారత్‌కు పతకాల పంట పండింది. బాక్సింగ్‌లో భారత్‌కు ఐదు పతకాలు రావడం లాంఛనమైంది. క్వార్టర్ ఫైనల్లో సాక్షి చౌదరి ఉత్తర ఐర్లాండ్‌కు చెందిన కైట్‌లిన్ ఫ్రయర్స్‌పై 5-0 తేడాతో ఘన విజయం సాధించింది. తన ఎత్తు, రీచ్‌ను సమర్థంగా వినియోగించుకున్న సాక్షి ఆరంభం నుంచే ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించింది. ప్రత్యర్థి దూకుడుగా ఆడినా, చక్కటి ఫుట్‌వర్క్, కచ్చితమైన పంచ్‌లతో సాక్షి మ్యాచ్‌ను పూర్తిగా తన ఆధీనంలో ఉంచుకుంది. మరో క్వార్టర్ ఫైనల్లో అరుంధతి చౌదరి న్యూజిలాండ్ బాక్సర్ మోర్గాన్ హెండర్సన్‌పై 3-1తో విజయం సాధించింది.

హోరాహోరీగా సాగిన ఈ పోరులో అరుంధతి చివరికి పైచేయి సాధించి సెమీస్‌కు అర్హత సాధించింది.

### ఐపీఎల్ చరిత్రలోనే సరికొత్త మైలురాయి
## 300 మిలియన్ డాలర్ల బ్రాండ్‌గా ఆర్సీబీ




ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అరుదైన ఘనత సాధించింది. 300 మిలియన్ డాలర్ల బ్రాండ్ విలువ దాటిన తొలి ఐపీఎల్ ఫ్రాంచైజీగా నిలిచింది. యూఎస్‌కు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ 'హౌలిహాన్ లోకీ' విడుదల చేసిన '2026 ఐపీఎల్ వాల్యుయేషన్ స్టడీ' అనే నివేదిక ప్రకారం ఆర్సీబీ బ్రాండ్ విలువ 16 శాతం పెరిగి 312 మిలియన్ డాలర్లకు చేరింది. మరోవైపు ఐపీఎల్ మొత్తం వ్యాపార విలువ తొలిసారి 20.6 బిలియన్ డాలర్లకు చేరి మరో మైలురాయిని అందుకుంది. 2026 సీజన్‌లో ఐపీఎల్‌తో పాటు మహిళల ప్రీమియర్ లీగ్ టైటిళ్లను గెలవడం, భారీగా అభిమానులు, బలమైన వాణిజ్య ఒప్పందాలు ఆర్సీబీ విలువ పెరగడానికి ప్రధాన కారణాలుగా నివేదిక పేర్కొంది. ఈ జాబితాలో ముంబయి ఇండియన్స్ 264 మిలియన్ డాలర్లతో రెండో స్థానంలో ఉండగా కోల్‌కతా నైట్ రైడర్స్ 245 మిలియన్ డాలర్లతో మూడో స్థానంలో నిలిచింది. ధోని లేకపోవడం, ఈ సీజన్‌లో వరుస పరాజయాలు చవి చూడటం వల్ల చెన్నై సూపర్ కింగ్స్ 244 మిలియన్ డాలర్లతో నాలుగో స్థానానికి పరిమితమైంది. ఎస్‌ఆర్‌హెచ్, ఆర్‌ఆర్, జీటీ, ఢిల్లీ క్యాపిటల్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. నివేదిక ప్రకారం 2023లో 15.4 బిలియన్ డాలర్లుగా ఉన్న ఐపీఎల్ బ్రాండ్ విలువ.. 2024లో 16.4 బిలియన్ డాలర్లు, 2025లో 18.5 బిలియన్ డాలర్లకు పెరిగి, ఇప్పుడు 20.6 బిలియన్ డాలర్లను చేరుకుంది. మీడియా హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు, టికెట్ విక్రయాలతో కలిపి 2026 సీజన్ ఆదాయం 1.8 బిలియన్ డాలర్లను దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. 2028 నుంచి అమల్లోకి వచ్చే కొత్త మీడియా హక్కుల ఒప్పందం ద్వారా ఐపీఎల్ విలువ మరింత పెరిగే అవకాశముందని నివేదిక స్పష్టం చేసింది.

### వన్డే ప్రపంచ కప్ 2027 స్క్వాడ్ సైజ్‌ను
## పెంచండి ఐసీసీకి ఆసీస్ కోచ్ విజ్ఞప్తి




వన్డే ప్రపంచ కప్ 2027 నిర్వహణలో ఐసీసీ చేసిన మార్పులపై ఆస్ట్రేలియా కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ స్పందించాడు. జట్ల సంఖ్య పెంచినట్లే.. ఒక్కో జట్టులో ప్లేయర్ల సంఖ్య కూడా పెంచాలని ఐసీసీని కోరాడు. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఈ మెగా టోర్నీలో 14 జట్లు పాల్గొననున్నాయి. కొత్త ఫార్మాట్ కారణంగా ఫైనల్ చేరే జట్టు కనీసం 13 మ్యాచ్‌లు, కొన్ని పరిస్థితుల్లో 15 మ్యాచ్‌ల వరకు ఆడాల్సి వస్తుంది. 'ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం అమల్లో ఉన్న 15 మంది సభ్యుల జట్టు సరిపోదు. ఎక్కువ మ్యాచ్‌లు, భిన్నమైన వాతావరణ పరిస్థితులు, గాయాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కనీసం 17 మంది సభ్యులతో కూడిన జట్టుకు ఐసీసీ అనుమతి ఇవ్వాలి. 2023 ప్రపంచ కప్‌లో ట్రావిస్ హెడ్ గాయపడటంతో ఆస్ట్రేలియా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఐసీసీ నిబంధనల కారణంగా అతడిని జట్టు నుంచి తొలగించలేకపోయాం. దాంతో తొలి మ్యాచ్‌ల్లో పూర్తిస్థాయి జట్టుతో బరిలోకి దిగే అవకాశం లేకుండా పోయింది. న్యూజిలాండ్ కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంది' అని మెక్‌డొనాల్డ్ వెల్లడించాడు. ఫిఫాలో కూడా.. 'రానున్న ప్రపంచ కప్‌కు ముందు ఆస్ట్రేలియా 14 నెలల్లో 20కుపైగా టెస్టులు ఆడాల్సి ఉం ది. భారత్, ఇంగ్లండ్ పర్యటనలు కూడా ఉం డటంతో ఆటగాళ్లపై పని భారం మరింత పెరుగుతుంది. కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ వంటి కీలక బౌలర్లు ఇప్పటికే గాయాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జరిగిన ఫిఫా ప్రపంచ కప్‌లో నిర్వా హకులు 26 మంది సభ్యులతో జట్టుకు అను మతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రపంచ కప్ వంటి మెగా టోర్నీలో అత్యుత్తమ ఆటగాళ్లు అందుబాటులో ఉండాలంటే ఐసీసీ కూడా జట్ల పరిమాణాన్ని పెంచే అంశంపై సాను కూలంగా ఆలోచించాలి' అని మెక్‌డొనాల్డ్ ఐసీసీకి విజ్ఞప్తి చేశాడు.

### ఇంగ్లండ్ క్లబ్ క్రికెట్‌లో సంచలనం
## అసలేంటీ క్లికీ పాంటింగ్ వివాదం




ఇంగ్లండ్ క్లబ్ క్రికెట్‌లో చోటుచేసుకున్న ఓ ఘటన ఇప్పుడు ప్రపంచ క్రికెట్‌లో తీవ్ర చర్చకు దారితీసింది. సాల్ట్‌బర్న్ క్రికెట్ క్లబ్‌కు చెందిన ఓ ఫీల్డర్ బ్రియాన్ డివైన్.. బంతి బ్యాట్‌కు తగలకపోయినా వేళ్లతో చిటికె వేసి శబ్దం చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ వివాదానికి అభిమానులు 'క్లిక్‌గేట్', 'క్లికీ పాంటింగ్' అనే పేర్లు పెట్టారు. అసలు ఈ వివాదానికి ఆ పేర్లు ఎందుకు పెట్టారనే ప్రశ్న చాలామందిలో మొదలైంది. సోషల్ మీడియాలో అభిమానులు బ్రియాన్ డివైన్‌పై వ్యంగ్యంగా స్పందిస్తూ క్లికీ పాంటింగ్ అనే పేరు పెట్టారు. వేళ్లతో 'క్లిక్' అన్నట్లు చేసిన శబ్దాన్ని ఉద్దేశించి 'రికీ' స్థానంలో 'క్లికీ' అని మార్చి పెట్టారు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేరు వచ్చేలా రికీ స్థానంలో క్లికీ అని పెట్టి దాన్ని 'క్లికీ పాంటింగ్' అని పిలవడం మొదలుపెట్టారు. అయితే ఈ ఘటనతో పాంటింగ్‌కు ఎలాంటి సంబంధం లేదు. ఆటలో వ్యూహాలు మార్చే ప్లేయర్‌గా గతంలో అతడికి పేరుంది. దాన్నే ఆధారంగా చేసుకుని ఈ పేరు పెట్టినట్లు తెలుస్తోంది. అసలు ఏమైందంటే నార్త్ యార్క్‌షైర్ అండ్ సౌత్ డర్హామ్ క్రికెట్ లీగ్ డివిజన్-2లో సాల్ట్‌బర్న్ క్లబ్, నార్టన్ క్లబ్ మధ్య మ్యాచ్ జరుగుతుంది. సాల్ట్‌బర్న్ స్లిప్ ఫీల్డర్ బ్రియాన్ డివైన్.. బ్యాటర్ నోమన్ షబీర్ బ్యాట్ పక్కగా బంతి వెళ్లే సమయంలో వేళ్లతో 'క్లిక్' శబ్దం చేశాడు. అది బ్యాట్‌కు బంతి తగిలినట్లుగా వినిపించడంతో వికెట్ కీపర్ క్యాచ్ అందుకుని అప్పీల్ చేశాడు. డీఆర్ఎస్, అల్ట్రా ఎడ్జ్ వంటి సాంకేతిక సదుపాయాలు లేకపోవడంతో అంపైర్ బ్యాటర్‌ను ఔట్‌గా ప్రకటించాడు. దీనిపై ఫిర్యాదు అందుకున్న లీగ్ నిర్వాహకులు విచారణ ప్రారంభించారు.

ఈ ఘటన వైరల్ కావడంతో సాల్ట్‌బర్న్ వికెట్ కీపర్ జోష్ బోవ్స్ గణాంకాలు కూడా చర్చనీయాంశమయ్యాయి. ఈ సీజన్‌లో కేవలం ఎనిమిది మ్యాచ్‌ల్లోనే అతడు 31 క్యాచ్‌లు పట్టడం అనుమానాలకు తావిచ్చింది. ఒక మ్యాచ్‌లో ఏకంగా ఎనిమిది క్యాచ్‌లు పట్టగా, పురుషుల టెస్టు క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో వికెట్ కీపర్ అత్యధిక క్యాచ్‌ల రికార్డు ఏడు మాత్రమే ఉండటం విశేషం. మరోవైపు, ఇలాంటి ఘటనలు తమ జట్టుపైనా జరిగాయని ప్రత్యర్థి క్లబ్ కెప్టెన్ రోరీ కాటెరిల్ ఆరోపించాడు.

### ఐసీసీ ర్యాంకింగ్స్ వన్డేల్లో గిల్ టాప్
## టీ20ల్లో 230 స్థానాలు ఎగబాకిన వైభవ్





వన్డే, టీ20 ర్యాంకింగ్స్ జాబితాను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. భారత టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రపంచ నంబర్ 1 బ్యాటర్‌గా అవతరించాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన గిల్(801).. న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్(794)ను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. మూడు, నాలుగు స్థానాల్లో భారత వెటరన్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ(767), రోహిత్ శర్మ(758) కొనసాగుతున్నారు. భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ టీ20 ర్యాంకింగ్స్ జాబితాలో అదరగొట్టాడు. ఇంగ్లండ్‌తో సిరీస్‌తో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ఈ సిక్సర్ల పిడుగు.. జింబాబ్వేపై వరుసగా రెండు హాఫ్ సెంచరీలు చేసి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. దీంతో టీ20 ర్యాంకింగ్స్ జాబితాలో ఏకంగా 230 స్థానాలు ఎగబాకి అందరినీ ఆశ్చర్యపరిచాడు. జింబాబ్వేతో సిరీస్‌లో మొత్తం 151 పరుగులు చేసిన ఈ 15 ఏళ్ల కుర్రాడు.. 278వ స్థానం నుంచి నేరుగా 48వ స్థానానికి దూసుకొచ్చాడు. టీ20 బ్యాటర్ల జాబితాలో ఇషాన్ కిషన్ 910 రేటింగ్ పాయింట్లతో నంబర్-1 స్థానాన్ని నిలబెట్టుకోగా, పాకిస్థాన్ బ్యాటర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ రెండో స్థానానికి ఎగబాకాడు.

జింబాబ్వే పర్య టనలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన అభిషేక్ శర్మ మూడో స్థానానికి పడి పోయాడు. జింబాబ్వే సిరీస్‌లో మూడు మ్యాచ్ ల్లోనూ అజేయంగా నిలిచిన తిలక్ వర్మ(750) ఆరో స్థానానికి చేరుకున్నాడు.

### కామన్వెల్త్ గేమ్స్ భారత జుడో జట్టుకు
## షాక్ గ్లాస్గోకు చేరని ప్లేయర్ల సామగ్రి

కామన్వెల్త్ గేమ్స్ 2026లో పాల్గొనే ముందు భారత జుడో జట్టుకు అనుకోని ఇబ్బంది ఎదురైంది. భారత్ నుంచి గ్లాస్గోకు చేరుకున్న 16 మంది సభ్యుల జట్టులో పలువురు జుడోకాలకు చెందిన లగేజీ గమ్యస్థానానికి చేరకపోవడంతో ప్రాక్టీస్‌కు అంతరాయం ఏర్పడింది. జులై 31 నుంచి జుడో పోటీలు ప్రారంభం కానుండటంతో ఆటగాళ్లు ఆందోళన చెందుతున్నారు. లగేజీలో జుడోగీలు (జూడో పోటీల్లో ధరించే ప్రత్యేక దుస్తులు), శిక్షణకు అవసరమైన ఇతర సామగ్రి ఉన్నట్లు సమాచారం. దీంతో ఆటగాళ్లు సాధనను పూర్తిస్థాయిలో కొనసాగించలేని పరిస్థితి నెలకొంది. పోటీలకు ఇంకా ఒక్కరోజే సమయం ఉండటంతో ఈ అంశం ఇప్పుడుచర్చనీయాంశం




అయింది. ఈ విషయాన్ని గుర్తించిన భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) వెంటనే స్పందించింది. సంబంధిత అధికా రులు, విమానయాన సంస్థతో సంప్రదింపులు జరిపి లగేజీని వీలైనంత త్వరగా ఆటగాళ్లకు అందించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపింది. ఇదిలా ఉండగా, ఇటీవల భారత బాక్సింగ్ జట్టుకూ ఇలాంటి సమస్యే ఎదురైంది. బెల్‌ఫాస్ట్‌లో శిక్షణ శిబిరం ముగించుకుని గ్లాస్గోకు చేరుకున్న బాక్సర్ల లగేజీ కూడా ఆలస్యంగా చేరడంతో ప్రత్యామ్నాయవచ్చింది.

# రెండు భాగాలుగా అల్లు అర్జున్
## రాకా అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నాడు





టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు. ఒక భాగంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణ్ నటిస్తుండగా, మరో భాగంలో టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక కథాంశం విషయానికొస్తే, అట్లీ ఈ చిత్రాన్ని అత్యంత వైవిధ్యంగా ప్లాన్ చేశారు. ఒక పార్ట్‌ను పూర్తిగా హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్ మరియు ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తుండగా, మరో పార్ట్‌ను పూర్తిగా భిన్నమైన ఫ్యూచరిస్టిక్ ప్రపంచంలో నడిచేలా రూపొందిస్తున్నారట. ఇందులో హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే భాగంలో దీపికా పదుకొణ్ నటిస్తుందని తెలుస్తోంది. వీటితో పాటు ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడంతో, ఈ చిత్రంలోనూ ఆయన నటిస్తే సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు.

# ఆ బూతులకు మీరు పూర్తిగా అర్హులు
## కంగనా రనౌత్‌పై సింగర్ విశాల్ దద్లానీ తీవ్ర ఆగ్రహం



బాలీవుడ్ ప్రముఖ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ విద్యార్థులపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు విశాల్ దద్లానీ సోషల్ మీడియా వేదికగా తీవ్ర స్థాయిలో మండపడ్డారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కంగనా వ్యవహరించిన తీరును, ఆమె చేసిన కామెంట్స్‌ను తప్పుపడుతూ ఆయన ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. విద్యార్థులు రోడ్లపై నిరసనలు తెలుపుతున్న సమయంలో ప్రభుత్వాలు మరియు పాలకుల తరఫున జరిగిన హింసాత్మక ఘటనలను ఆయన తన పోస్ట్‌లో గుర్తుచేశారు. ఈ సందర్భంగా విశాల్ దద్లానీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. నిరసన సమయంలో విద్యార్థులు బూతులు మాట్లాడారని, చెడు భాష వాడారని కంగనా రనౌత్ అంటుంది. రోడ్లపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పిల్లలపై దాడులు చేయడం, వారిపై రాళ్లు రువ్వి చివరికి ఆ నిందలన్నీ వారిపైనే నెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా, విద్యార్థులపై జరిగిన హింసను ప్రస్తావిస్తూ.. వారిపైకి నేరుగా కాల్పులు జరపడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం, పెల్లెట్ గన్లతో వారి ముఖాలను తీవ్రంగా గాయపరచడం వంటి దారుణాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇప్పటికీ మీ నాయకులు తమ కిరాయి మూకల ద్వారా విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ, దాడులు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ పరిణామాలన్నింటినీ దృష్టిలో ఉంచుకునే ప్రజలు మరియు నెటిజన్లు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, ఆమె చేసిన పనుల వల్లే ఈ రకమైన

# పెళ్లిచూపులుకు పదేళ్లు విజయ్ దేవరకొండ
## కెరీర్‌ను మార్చేసిన కల్ట్ క్లాసిక్




తెలుగు సినీ పరిశ్రమలో చిన్న సినిమాగా విడుదలై సంచలన విజయాన్ని అందుకున్న 'పెళ్లిచూపులు' విడుదలై నేటికి (జులై 29) పదేళ్లు పూర్తి చేసుకుంది. విజయ్ దేవరకొండ, రీతూ వర్మ జంటగా నటించిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 2016లో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకోవడమే కాకుండా, తెలుగు సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. దర్శకుడిగా తరుణ్ భాస్కర్ పరిచయమైన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత డి. సురేశ్ బాబు సమర్పణలో రాజ్ కందుకూరి, యష్ రంగినేని సంయుక్తంగా నిర్మించారు. సహజమైన కథనం, వినోదభరితమైన సంభాషణలు, కొత్త తరహా స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమా, అప్పటి వరకు పెద్దగా గుర్తింపు లేని పలువురు ప్రతిభావంతులకు కొత్త అవకాశాలు తెచ్చిపెట్టింది.
'పెళ్లిచూపులు' విజయ్ దేవరకొండ కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. సోలో హీరోగా ఆయనకు ఇది తొలి పెద్ద విజయం. సినిమాలో విజయ్ నటన, సహజమైన డైలాగ్ డెలివరీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా విజయంతో వరుస అవకాశాలు అందుకున్న విజయ్, ఆ తర్వాత 'అర్జున్ రెడ్డి', 'గీత గోవిందం' వంటి విజయాలతో స్టార్ హీరోగా ఎదిగారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన రీతూ వర్మ తన సహజమైన నటనతో ప్రేక్షకుల ప్రశంసలుఅందుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు దక్కించుకుని ప్రముఖ కథానాయికగా గుర్తింపు పొందింది. ఇక దర్శకుడు తరుణ్ భాస్కర్ తొలి సినిమాతోనే తన ప్రత్యేక శైలిని నిరూపించుకున్నారు. 'పెళ్లిచూపులు' తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ దర్శకుడిగా ఎదిగిన ఆయన, అనంతరం నటుడిగానూ తనదైన గుర్తింపు సంపాదించారు. బాక్సాఫీస్ దగ్గర మంచి విజయంతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'పెళ్లిచూపులు' అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను కూడా సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి రెండు జాతీయ చలనచిత్ర అవార్డులు లభించాయి. ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా 'పెళ్లిచూపులు' జాతీయ పురస్కారం అందుకోగా, ఉత్తమ మాటల రచయితగా దర్శకుడు తరుణ్ భాస్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. అలాగే 2016 సంవత్సరానికి గాను ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి విభాగాల్లో రెండు నంది అవార్డులు కూడా ప్రకటించబడ్డాయి. ఇందులో రీతూ వర్మ ఉత్తమ నటి అవార్డుకు ఎంపికయ్యారు. అయితే ఆ సమయంలో నంది అవార్డుల ప్రదానోత్సవం జరగ లేదు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర సినీ పురస్కారాల్లో కూడా 'పెళ్లిచూపులు'కు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ చిత్రాన్ని సెకండ్ బెస్ట్ మూవీగా ఎంపిక చేసి చిత్రబృందాన్ని సత్కరించింది. దీంతో విడుదలై పదేళ్లు పూర్తయినా 'పెళ్లిచూపులు' ప్రస్థానం ఇంకా కొనసాగుతూనే ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సందీప్ వంగా మాస్టర్ ప్లాన్
## ప్రభాస్ కెరీర్‌లోనే తక్కువ బడ్జెట్‌తో స్పిరిట్




టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం 'స్పిరిట్' గురించి ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిలింనగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్యాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే తాజా సమాచారం ప్రకారం.. ఈ సినిమా షూటింగ్‌ను కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేయాలని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ ఇతర ప్రాజెక్ట్‌ల షూటింగ్స్‌లో సమాంతరంగా పాల్గొంటున్నప్పటికీ, 'స్పిరిట్' టీమ్ మాత్రం తమ ప్లానింగ్ పక్కాగా ఉండటంతో సినిమా అనుకున్న సమయానికే పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉంది. మరోవైపు ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి సుమారు 40 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. మిగిలిన మేజర్ షెడ్యూల్స్ ఎక్కువగా హైదరాబాద్‌లోనే జరగనున్నాయి. ఇదిలావుంటే సందీప్ టీమ్ ప్లానింగ్ వలన ప్రభాస్ చేస్తున్న అత్యంత తక్కువ బడ్జెట్ సినిమా ఇదేనని తెలుస్తుంది. గత దశాబ్ద కాలంలో ప్రభాస్ చేసిన భారీ బడ్జెట్ సినిమాలతో పోలిస్తే 'స్పిరిట్' అత్యంత తక్కువ బడ్జెట్‌తో రాబోతుందని ఇప్పటికే టాక్ కూడా బయటకు పాకింది. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తనదైన మేకింగ్ స్టైల్‌తో ఈ చిత్రాన్ని మరింత పవర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తుండటంతో, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

### పావలా శ్యామలకు నేడు అంతిమ వీడ్కోలు
## మహాప్రస్థానంలో అంత్యక్రియలు



టాలీవుడ్ సీనియర్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ పావలా శ్యామలకు నేడు (జులై 29) అంతిమ వీడ్కోలు పలకనున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో నాలుగు దశాబ్దాల పాటు తన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె మరణం చిత్రసీమను విషాదంలో ముంచెత్తింది. నేడు హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ మహాప్రస్థానంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వనస్థలిపురంలోని రెడీ టూ సర్వ్ ఆశ్రమంలో ఉంచిన పావలా శ్యామల పార్థివదేహాన్ని ఉదయం మహాప్రస్థానానికి తరలించనున్నారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆమె భౌతికకాయం మహాప్రస్థానానికి చేరుకోగా, సినీ ప్రముఖులు, అభిమానులు చివరిసారిగా నివాళులు అర్పించేందుకు దాదాపు గంటపాటు అక్కడే ఉంచనున్నారు. ఉదయం 11 గంటల తర్వాత నుంచి అంత్యక్రియలు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమానికి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు సినీ నటులు, దర్శకులు, నిర్మాతలు హాజరై పావలా శ్యామలకు తుది వీడ్కోలు పలకనున్నారు. అంత్యక్రియల ఏర్పాట్లను నటి కరాటే కళ్యాణి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పావలా శ్యామల చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. తెల్లవారుజామున 1.52 గంటలకు గుండెపోటుతో మరణించినట్లు ఉస్మానియా ఆస్పత్రి వైద్యులు అధికారికంగా ప్రకటించారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. 1984లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన 'ఛాలెంజ్' సినిమాతో పావలా శ్యామల తెలుగు సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు. అనంతరం దాదాపు 100కు పైగా చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మంచి గుర్తింపు సంపాదించారు. కుటుంబ కథా చిత్రాలు, హాస్యభరిత పాత్రలు, భావోద్వేగ సన్నివేశాల్లో తనదైన నటనతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న ఆమె, చివరిసారిగా 2019లో విడుదలైన 'మత్తు వదలరా' చిత్రంలో కనిపించారు. 2014 నుంచి పావలా శ్యామల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, వృద్ధాప్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తన కుమార్తెతో కలిసి అత్యంత నిరాడంబరంగా జీవిస్తూ చికిత్స కోసం కూడా ఎన్నో కష్టాలు పడ్డారు. ఆమె పరిస్థితి గురించి తెలిసిన పలువురు సినీ ప్రముఖులు గతంలో ఆర్థిక సహాయం అందించిన సందర్భాలు ఉన్నాయి. పావలా శ్యామల మృతిపై తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆమె కుటుంబానికి అండగా నిలుస్తూ దర్శకుల సంఘం ట్రస్ట్ తరఫున రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. అలాగే దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు వ్యక్తిగతంగా మరో రూ.50 వేల విరాళం అందించారు. మొత్తంగా రూ.1 లక్ష సాయాన్ని దర్శకుల సంఘం ప్రకటించింది.

# వెంకటేష్ త్రివిక్రమ్ ఆదర్శ కుటుంబం జెన్‌జీ
## కూతురు పాత్రను పరిచయం చేసిన మేకర్స్




విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' నుంచి చిత్రబృందం మరో ఆసక్తికర గ్లింప్స్‌ను విడుదల చేసింది. రోజుకో కొత్త వీడియోతో సినిమా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న మేకర్స్, తాజాగా ఈ చిత్రంలో వెంకటేష్ కూతురిగా, చిట్టిబాబు గారాలపట్టిగా నటిస్తున్న సంపూర్ణ (యువినా పార్థవి) పాత్రను పరిచయం చేశారు. పరిచయమైన ప్రతి ఒక్కరితో ప్రేమలో పడే జెన్‌జీ కూతురి పాత్రలో సంపూర్ణ కనిపించబోతుంది. ఇక త్రివిక్రమ్ మార్క్ సంభాషణలు, వినోదాత్మక ఘట్టాలతో నిండిన ఈ వీడియో సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంలో నారా రోహిత్, నివేతా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# ఓటీటీలోకి తమిళ్ బ్లాక్ బస్టర్
## గట్టా కుస్తీ 2 స్ట్రీమింగ్ ఎప్పుడంటే



తమిళ టాలెంటెడ్ నటుడు విష్ణు విశాల్, కథానాయిక ఐశ్వర్య లక్ష్మి జంటగా నటించిన స్పోర్ట్స్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'గట్టా కుస్తీ 2ః(మట్టి కుస్తీ) డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి థియేటర్లలో మంచి స్పందనతో బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శించబడిన ఈ చిత్రం, ఇప్పుడు ఓటీటీ ద్వారా ప్రేక్షకులను అలరించడానికి వస్తోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్ హక్కులను దక్కించుకుంది. ఈ క్రమంలోనే సినిమాను జూలై 31 నుంచి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తెస్తున్నట్లు అధికారిక ప్రకటించింది.
ఈ చిత్రాన్ని కేవలం తమిళ భాషకే పరిమితం చేయకుండా, తెలుగు, కన్నడ, మలయాళ మరియు హిందీ భాషల్లో ఒకేసారి స్ట్రీమింగ్ చేయనున్నారు.
దర్శకుడు చెల్లా అయ్యావు దర్శకత్వం వహించిన ఈ సీక్వెల్‌లో సీనియర్ నటి రమ్యకృష్ణ, ప్రముఖ హాస్య నటుడు యోగి బాబు, కరుణాకరన్ తదితరులు కీలక పాత్రల్లో నటించి మెప్పించారు. మొదటి భాగం మాదిరిగానే ఈ రెండో భాగం కూడా థియేటర్లలో మంచి వినోదాన్ని మరియు కుటుంబ భావోద్వేగాలను పంచింది.

# లెనిన్ లో ఐటెం సాంగ్ కోసం రష్మికని అనుకున్నారా
## అయితే లేకపోవడానికి కారణం ఇదే



అక్కినేని అఖిల్ కెరీర్‌లో ఎంతోకాలం తర్వాత భారీ విజయాన్ని అందించిన చిత్రం 'లెనిన్'. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కించిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించగా, విడుదలైన తర్వాత బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది. కథ, భావోద్వేగాలు, సంగీతం ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అఖిల్ కెరీర్‌లో ఈ సినిమా కీలక మైలురాయిగా నిలిచింది. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని సంగీత దర్శకుడు ఎస్. థమన్ వెల్లడించారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. 'లెనిన్'లో మొదట ఓ ప్రత్యేక ఐటెం సాంగ్‌ను ప్లాన్ చేసినట్లు చెప్పారు. అయితే కథకు అది అవసరం లేదని భావించిన చిత్రబృందం చివరికి ఆ ఆలోచనను పూర్తిగా విరమించుకుందని వెల్లడించారు. థమన్ మాట్లాడుతూ.. సినిమా కోసం ఓ స్పెషల్ సాంగ్‌ను ప్లాన్ చేశాం. కానీ అది కథనం ప్రవాహానికి సరిపోవడం లేదని మేకర్స్ భావించారు. షూటింగ్ ప్రారంభం కాకముందే ఆ పాటను పూర్తిగా తొలగించాలని నిర్ణయించారు. కథకు అవసరం లేని అంశాన్ని బలవంతంగా జోడిస్తే ప్రేక్షకుల నుంచి అనవసర విమర్శలు వచ్చే అవకాశం ఉందని భావించాం అని తెలిపారు. ఆ పాట చిత్రీకరణకు ముందే ఇంటర్నల్ వాట్సాప్ గ్రూపుల్లో విస్తృతంగా షేర్ కావడం తనను నిరాశకు గురి చేసిందని థమన్ వెల్లడించారు. ఆ విషయం తెలిసిన తర్వాత తాను తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఆ గ్రూపుల నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు. సినిమా విడుదలకు ముందే ఇలాంటి విషయాలు బయటకు రావడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు.
థమన్ వెల్లడించిన మరో విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్పెషల్ సాంగ్ కోసం మొదట పలువురు స్టార్ హీరోయిన్ల పేర్లను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. రష్మిక మందన్న, పూజా హెగ్డే, కయాడు లోహర్, ప్రీతి ముఖుందన్ పేర్లు పరిశీలనలోకి వచ్చినప్పటికీ, చివరికి ఆ పాటనే పూర్తిగా రద్దు చేయడంతో ఆ ఆలోచన అక్కడితో ముగిసిపోయిందని చెప్పారు.

**Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060** TGTEL/25/A4111